# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 28, ఆగష్టు 2024 | 16 పేజీలు


## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్



16లో..

## ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి..



2 లో..





తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

రసరమ్యం రామప్ప శిల్పకళా వైభవమన్న గవర్నర్

మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ములుగు జిల్లాకు చేరుకున్నారు. ములుగు జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. గవర్నర్‌కు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ ఐటి డిపిపిఓ చిత్రా మిశ్రా డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో మహిళలు చిన్నారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఓలు ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

2వ పేజీలో...

## ములుగు జిల్లాపై ప్రభుత్వం చిన్న చూపేలా?

ఐదేళ్లయిన ఏర్పాటుకాని విద్యుత్ ఎస్ఈ కార్యాలయం

ఇబ్బందుల్లో వినియోగదారులు, అధికారులు

16 జిల్లాలకు ఎస్.ఈ కార్యాలయాలు ఉన్నా ములుగు జిల్లా లో ఎస్.ఈ కార్యాలయం లేకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు లో పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క చొరవ తీసుకోవాలి




16 లో..

**ములుగు, ప్రభాతవార్త :** నూటికి తొంభై శాతం మంది గిరిజనులు ఉన్న ములుగు ఏజెన్సీ ములుగు జిల్లాలో విద్యుత్‌శాఖకు జిల్లా కార్యాలయం (ఎస్.ఈ) లేకపోవడంతో జిల్లాలోని వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది. దీనితో ఎస్.ఈ కార్యాలయం భూపాలపల్లి లో ఏర్పాటు జరిగింది.

ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## బేషరతుగా క్షమాపణ చెప్పాలి



2లో..

బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు ఉన్న ప్రభుత్వ భూమి అంతే ఉండాలి

మానుకోటలో ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తాం

మానుకోటకు కూడా హైడ్రా వస్తుంది

ఎస్సారెస్పీ కాలువను పూడ్చి ఇల్లు నిర్మించుకున్న రవీందర్‌రావు

మతి భ్రమించి మాట్లాడుతున్న రవీందర్‌రావు

ఎర్రగడ్డ ఆసుపత్రిలో చూపించుకో

శంకర్‌నాయక్, రెడ్యానాయక్‌లు దందాలు చేసినప్పుడు ఈ గొంతు ఎటు పోయింది..?

రవీందర్‌రావుపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు

**మహబూబాబాద్, ప్రభాతవార్త** గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంత ప్రభుత్వ భూమి ఉందో ఇప్పుడు కూడా అంతే ఉండాలని దీనిపై సర్వే చేయించి భూ ఆక్రమణదారులను బయటపెడుతామని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం జిల్లా డిసిసి కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు మతి భ్రమించిందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చూపించుకోవాలని అన్నారు.

# ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి..

**మొదటి పేజీ తరువాయి**

గవర్నర్ జిల్లా అభివృద్ధిపై ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలి పర్యటనగా షెడ్యూల్ ప్రాంతమైన ములుగు జిల్లాను ఎంచుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. తాను కూడా గతంలో పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు బాగున్నాయని ప్రశంసించారు. పేదల అభ్యున్నతికి గిరిజనులు, ఆదివాసులు అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఇదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో గిరిజనులు ఆదివాసులు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆధునిక సమాజంలో ఆదివాసులు గిరిజనులను భాగస్వాములు చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయన్నారు. వీరికి అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వీరి కోసం జిల్లాలో కంటైనర్ హాస్పిటల్ వినూత్నంగా ఏర్పాటు చేయడం పట్ల మంత్రి సీతక్కను ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని మీరంతా అత్యుత్తమంగా విద్యను అభ్యసించి నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలనీ పేర్కొన్నారు. గిరిజనుల ఆదివాసులు ఆధునిక సమాజానికి అనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో అన్ని రంగాల్లో ఆర్థికంగా పైకి రావాలని సూచించారు. ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలువాలని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

**మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరిన మంత్రి సీతక్క...**

మంత్రి సీతక్క మాట్లాడుతూ తొలిసారి జిల్లా పర్యటనకు గవర్నర్ రావడం పట్ల జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా రాష్ట్రములోనే అత్యధిక అటవీ విస్తరణం ఉన్నదని, 30 శాతం మంది ఆదివాసులు, గిరిజన ప్రజలు ఈ జిల్లాలో నివసిస్తున్నారని అన్నారు. ప్రజలు అంతా ఐకమత్యంతో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసుల గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆసియా ఖండంలో అతి పెద్ద ఆదివాసీ గిరిజన జాతర మేడారం మహా జాతర ప్రతి రెండు ఏళ్ళకు ఒకసారి అత్యంత వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జాతర జాతీయ పండగగా గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గవర్నరుని కోరారు. ములుగు జిల్లా చరిత్ర, పర్యాటక కేంద్రాలు జిల్లా విశిష్టత, విశేషాలను గవర్నర్‌కు వివరించారు.

**ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం...**

**దివాకర టి.ఎస్, ములుగు జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితంగా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో గోదావరి ముంపు ప్రభావిత ప్రాంతాలను తగ్గించినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. జిల్లాలో అడవులు సంరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, క్రైమ్ రేట్ తగ్గిందని పేర్కొన్నారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సీతక్క గవర్నర్, ప్రిన్సిపాల్ సెక్రెటరీలను శాలువాతో సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు.

**గవర్నర్‌ను కలిసిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు...**

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులురాలు (ప్రొఫెసర్ పాండురంగారావు) ఇన్‌టాక్, డాక్టర్ రావర్ల గణపతి (రచయిత), డాక్టర్ అంబటి శ్రీజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, చల్ల మైనిక, (రెజ్లింగ్ క్రీడాకారిణి), పి. రజిత, (జిమ్నాస్టిక్), పాలడుగు వెంకటేశ్వర్‌రావు, (వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్), కాంజపురం దామోదర్, (ఎన్విరాన్మెంట్ సైన్సిస్ట్) కొమరం ప్రభాకర్, (సోషన్ వర్కర్) నేషనల్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, డాక్టర్ కొండల రామయ్య (మ్యాథమెటిక్స్ టీచర్) తదితరులతో సమావేశం అయ్యారు. జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం పట్ల వారిని అభినందనలు తెలిపారు.

**రసరమ్యం.. రామప్ప శిల్పకళా వైభవం...**

రామప్ప దేవాలయం మహాద్భుత కట్టడమని, దేవాలయ శిల్ప సంపద రమణీయంగా ఆకర్షణీయంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ శర్మ రామప్ప దేవాలయానికి మంత్రి సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు, భూపాలపల్లి శాసనసభ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరి బి. వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శబరీష్‌లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు.

మొదటగా రాష్ట్ర గవర్నర్ ఆలయ ప్రాంగణంలో పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించారు. దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రుద్రేశ్వరుడిని దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్‌ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ప్రొఫెసర్ పాండురంగారావు రామప్ప దేవాలయం ప్రత్యేక విశిష్టత ఐనా నీటిపై తేలియాడే ఇటుకను ప్రత్యేకంగా గవర్నర్‌కు వివరించారు. రామప్ప దేవాలయం, నిర్మాణం, సాండ్ బాక్స్ టెక్నాలజీ, ఆలయ విశిష్టత వివరించారు. ఆలయ చరిత్ర, శిల్పసంపద రమణీయత ఆలయగైడ్ కూలంకషంగా గవర్నర్‌కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం కట్టడం, చరిత్ర, శిల్ప సంపద, ఎంతో రమణీయంగా ఉందని దేవాలయాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం రామప్ప హరిత కాటేజ్‌లను, సరస్సును సందర్శించారు. నీటిపారుదల శాఖ ఈఈ రామప్ప సరస్సు విస్తీర్ణం ఆయకట్టు తదితర వివరాలను గవర్నర్‌కు మ్యాప్ ద్వారా వివరించారు.

**లక్నవరం ఐలాండ్‌లో రాత్రి విశ్రాంతి తీసుకోనున్న గవర్నర్**

జిల్లా పర్యటనలో భాగంగా సాయంత్రం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం సరస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.వెంకటేశం, టూరిజం ఎం.డి. ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పీ శబరీష్ లతో కలిసి చేరుకున్నారు.







# ఎమ్మెల్సీ రవీందర్‌రావు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించేస్థాయి రవీందర్‌రావుది కాదని అన్నారు. మున్సి పాలిటి పరిధిలోని ఎస్సారెస్పీ కాలువను పూడ్చి దానిపై ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు నిర్మించుకున్నాడని ఆరోపించారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో గొలుసుకట్టు చెరువులు 29ఉండగా ఇప్పుడు కేవలం అరకొరగా ఉన్నాయని చెరువులన్నింటిని గత పదిసంవత్సరాల్లో మాయం చేశారని వాటన్నింటిని తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తుంటే చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అవాకులు,చెవాకులు చేస్తున్నారన్నారు. పార్లమెంట్ పరిధిలో స్పోర్ట్స్ స్కూల్ మంజూరి కొరకు 40ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే పర్మిషన్ వస్తుందని అన్నారు. అంతేగాకుండా 500పడకల ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో కార్మికులు చాలా మంది ఉన్నారని ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర సంక్షేమం, విదేశాల నుండి పెట్టుబడుల రాబట్టుకు అహర్నిశలు కృషిచేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జనరల్ బి.ఈడి కాలేజిని మైనార్టీ కాలేజి అని చెప్పి ఫీజులు వసూలు చేసి ఇప్పుడు మార్గదర్శి బి.ఈడి కాలేజిగా మార్చిన నువ్వు నీతులు చెబుతున్నావా అని మండిపడ్డారు.విద్యాసంస్థలు నడిపే వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుంటే నువ్వు ఎమ్మెల్సీ అయ్యేవానివా ఒక్కసారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు. కేసిఆర్ దగ్గర మెప్పు పొందాలని మీ పదవి పొడిగించుకోవడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ ఉనికిని కాపడుకోవడం కోసం మాత్రమే మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో రైతులను జైలుకు పంపినప్పుడు, బెల్లం,ఇసుక దందాలకు పాల్పడినప్పుడు, శంకర్‌నాయక్, రెడ్యానాయక్ దందాలు చేసినప్పుడు ఈ గొంతులు ఎటుపోయాయని వారు ఆగ్రహించారు. కేసిఆర్ కూతురు లిక్కర్ కేసులో తీహార్ జైల్లో ఉందని ఒక ఆడబిడ్డ లిక్కర్ కేసులో జైల్లో ఉండడాన్ని ఏం సమాధానం చెబుతారని అన్నారు. రాష్ట్ర సచివాలయం ముందు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మహనీయుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఆక్రోశం వెల్లగక్కుతున్నారన్నారు. పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ నాయకులు నకిలీ సర్టిఫికెట్‌లతో సిఎంఆర్ఎఫ్ నిధులను దోచుకొని తిన్నారని వాటన్నింటిని కక్కిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్‌రావుతో పాటు మహబూబాబాద్‌లో జరిగిన భూ ఆక్రమణలపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, మిట్టకంటి రాంరెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఎస్టి సెల్ కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్, ఆరేంద్ర వెంకటేశ్వర్లు, నేరుటి సురేష్, లక్ష్మీనారాయణ, ఎం.డి హరుణ్, ఖలీల్, బోడ రవి, విజయలక్ష్మి, సత్యమనోరమ, సతీష్, వరప్రసాద్, మనోహర్, వెంకన్న, యాకుబ్, లింగాల వీరభద్రం, వార్డు కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డ్రోన్లతో రైతులకు మేలు

## నాబార్డ్ సీజీఎం చింతల సుశీల

**ఐనవోలు,ప్రభాతవార్త**

వ్యవసాయ డ్రోన్ స్ప్రేయర్ వినియోగం వల్ల రైతులకు మేలు జరుగుతుందని నాబార్డ్ సీజీఎం చింతల సుశీల అన్నారు. మంగళవారం మండలంలోని రాంనగర్ గ్రామ రైతు వేదికలో నాబార్డ్,సిఎస్ఎఫ్‌డి ఆధ్వర్యంలో వ్యవసాయ డ్రోన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాబార్డ్ సీజీఎం చింతల సుశీల హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ల ద్వారా తెలంగాణలోని గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తూ సిఎస్ఎఫ్‌డి సహకారంతో డ్రోన్ కస్టమ్ హైరింగ్ సెంటర్‌లను సులభతరంగా ఏర్పాటు చేయడమే నాబార్డ్ లక్ష్యంగా పని చేస్తుందన్నారు.వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద డ్రోన్ల కొనుగోలుకు రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.తద్వారా యువతకు ఉపాధి కల్పనతో పాటు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం అవుతాయన్నారు.డ్రోన్‌తో వినియోగం వల్ల రైతులు హానికరమైన రసాయనాలకు గురి కాకుండా శ్రమతో పాటు ఖర్చులు తగ్గించుకోవచ్చునన్నారు.అనంతరం నందనం సొసైటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంను నాబార్డ్ సీజీఎం సుశీల ప్రారంభించారు.ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి పాలకవర్గ సభ్యులు ఆమెకు స్వాగతం పలికి సత్కరించారు.కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఏపిజివిబి చైర్మన్ ప్రతాపరెడ్డి,సిఎస్ఎఫ్‌డి డైరెక్టర్ హేమలత విజయరాఘవన్,ఏజీఎం చంద్రశేఖర్,డిసిసిబి బ్యాంకు సీఈఓ వజీర్ సుల్తాన్,సొసైటీ సీఈవో సంపత్,పాలకవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, బిర్రు పద్మ, ఎలేంద్ర, రామచంద్రయ్య, ఎశాబ్, కుమార్, సంపత్, ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వజ్రాల కోసం గుడిమెట్లకు తరలి వెళ్తున్న నేలకొండపల్లి వాసులు

**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**

ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా గుడిమెట్ల గ్రామం వద్ద వజ్రాల వేటకు వెళ్ళిన నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఒక మహిళకు రూ.3లక్షలు విలువైన వజ్రం లభించిందని విస్తృతంగా ప్రచారం జరగడంతో నేలకొండపల్లి, ఇతర పరసర గ్రామాల ప్రజలు వజ్రాల వేట కోసం గుంపులు, గుంపులుగా తరలి వెళ్తున్నారు. ఈ దొరికిన వజ్రాన్ని సదరు మహిళ మధ్యవర్తుల ద్వారా జగ్గయ్యపేటలోని ఒక బంగారు దుకాణం యజమానికి అమ్మినట్లు ప్రచారం సాగుతోంది. గత మూడు, నాలుగు రోజులుగా ఈ వజ్రాల వేట కోసం వెళ్తున్న వారి సంఖ్య రోజు, రోజుకు పెరిగిపోతోంది. డిసిఎం వ్యాన్‌లు, ఆటోలలో భోజన క్యారేజీలను వెంట తీసుకుని వజ్రాల వేట సాగించేందుకు అవసరమైన పనిముట్లను తీసుకుని తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో నేలకొండపల్లి గ్రామంకు చెందిన మహిళకు ఇటీవల లభించిన విలువైన వజ్రం విషయమై ఇంటలిజెన్స్, స్పెషల్‌బ్రాంచ్ పోలీసులతో పాటు, నేలకొండపల్లి పోలీసులు సైతం ఎంక్వైరీ చేయడం గమనార్హం. ఈ వజ్రాల వేట చూసేందుకు కొందరు, వజ్రాల వేట సాగించేందుకు మరి కొందరు 'ప్రముఖులు' కూడా తరలివెళ్తుండటంచర్చనీయాంగా మారింది. మొత్తం మీద ఈ వజ్రాల వేట కారణంగా కొందరు చిరువ్యాపారులు సైతం తాము చేస్తున్న వ్యాపారాలను మూసి వేసి వజ్రాల వేట కోసం వెళ్తుండటం విశేషం.

## మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన తంగళ్ళపల్లి రమేష్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఎలకంటి లింగమూర్తి మృతి చెందగా మంగళవారం పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్ మృత దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సంతపాం తెలియజేసి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అండగా తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాకా రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిశాల రాజయ్య గౌడ్, శనిగరపు వెంకటేష్, వీణవంక రమేష్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమంలో ఎంపీడీవో ఏన్ విజయ్ కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలోని వల్బాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఊరేగింపు కార్యక్రమంలో శ్రీకృష్ణుని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి సద నిరంజన్ సిద్ధాంతితో పాటు శ్రీనివాసరావు, రవీందర్రావు, అనంత రాములు, వెంకట్రావు, లక్ష్మణరావు, చక్రపాణి, రవీందర్ రెడ్డి, కుమారస్వామి, సతీష్ చారి, శివ, నారాయణ సింగ్, వెంకట్, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రవ్వత్తులతో ర్యాలీ

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గుగులోతు కమలమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలకత్తాలో జరిగిన డాక్టర్ మహిళాపై అత్యాచారం హత్య భారతదేశ పౌరులకు, మహిళలకు సమస్యగా మారిందని అన్నారు. వారి యొక్క ఆత్మ శాంతి కోసం ర్యాలీ నిర్వహించి డాక్టర్ మహిళాకు ఆత్మకు చేకూరాలని ధ్రువతుల ప్రదర్శన నిర్వహించాని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టే రేణుక, నార్ల గిరి, తగు గోపాలరావు, సాతురి రాజమౌళి, చంద్రమౌళి, గొర్రె కొమురయ్య, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, సాతూరి సదయ్య, గొర్రె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంట్లో బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

### -ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జిల్లా చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తస్మాత్ జాగ్రత్త గోడ పత్రికను ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్ ప్రారంభోత్సవంలో అన్నారు. మంగళవారం ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బచ్ పన్ బచావో ఆందోళన్, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఎన్జీఓ వారు రూపొందించిన తస్మాత్ జాగ్రత్త గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు గ్రామాలలో ఆయా ప్రాంతాలలో బాల్య వివాహాల నిర్మూలన కోసం క్షేత్రస్థాఇలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంతో తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు జరిపించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇకపై అలాంటి ప్రయత్నాలు కూడా జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష కోఆర్డినేటర్, ఇక్బాల్ పాషా కౌన్సిలర్, బీ.జమున, బీ.జగన్, గేనేశ్వరి కమ్యూనిటీ సోషల్ మొబైలైజర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐని శాలువాతో సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డివిజన్ మహిళా వింగ్ చైర్మన్ గుగులోత్ కమలమ్మ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ పులి రమేష్ ఎస్సై గోదారి రాజ్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం స్థాణిక కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినీలకు మనకు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల గురించి భారత పౌరురాలుగా మనకు ఉన్న హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డివిజన్ చైర్మన్ గుగులోత్ కమలమ్మ, వైస్ చైర్మన్ కే.రేణుక, జయ.వై.మేరీ, సిహెచ్.భాగ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షులు అసిఫ్ చంద్రమౌళి, మహేందర్, యాదగిరి, కొమురయ్య, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో ఓపెన్ జిమ్‌కు భూమి పూజ

### ముగ్గు పోసి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో అయిదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఓపెన్ జిమ్‌కు ముగ్గుపోసి మంగళవారం రోజున కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆర్యోగమే మహాభాగ్యం అనే ఒక ఉద్యేశ్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఓపెన్ జిమ్‌కు అవసరమయ్యే నిధుల్ని సమకూర్చారని అన్నారు. తమ గ్రామానికి ఓపెన్ జిమ్ మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రేస్ పార్టీ నాయకులు చింతపూల నరేందర్, పుల్లూరి రాజు, వెన్న రాజు, మహేందర్, బి రాజేందర్, చింతపూల సాయన్న, బుర్ర లక్ష్మణ్, అందె సురేష్, చెల్పురి విష్ణుమాచారి, సంపత్‌కుమార్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఆదర్శ పాఠశాల తనిఖీ

భీమదేవరపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :



ముల్కనూర్ ఆదర్శ పాఠశాలను డిపిఓ రమాకాంత్ తనిఖీ చేశారు. మంగళవారం రోజున డిపిఓ ఆదర్శ పాఠశాల అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహమును విద్యార్థులకు అందించే ఆహార నియమాలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. బాలికల వసతి గృహంలోని మౌలిక వసతుల కోసం బాలికలకు మెరుగైన వైద్యం అందించడం కోసం స్థిరమైన ఏఎన్ఎంను నియమించాలని పాఠశాల జరిగే మరమత్తులు త్వరితగతిన జరిగేటుగా చూడాలని ప్రిన్సిపాల్ బండి కుమార్ డిపిఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, గ్రామ పంచాయితీ నాగరాజు, కార్యదర్శి పూర్ణచందర్, ఆదర్శ పాఠశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేదింపు ముగ్గురిపై కేసు నమోదు

గార్ల, ఆగష్టు27 ప్రభాతవార్త:

అదనపు కట్నం తేవాలని మహిళను వేదింపులకు గురిచేస్తున్న భర్త, అత్తమామ ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పుల్లూరు గ్రామానికి చెందిన పుప్పాల నవ్య గత నాలుగు సంవత్సరాల క్రితం కురవి మండల తిరుమలాపురం గ్రామానికి చెందిన చంద్రప్రకాశ్‌తో వివాహం జరిగిందని తెలిపారు. వివాహం జరిగిన కొంతకాలం కాపురం సజావుగానే కొనసాగిందని భర్త చంద్రప్రకాశ్, అత్త జ్యోతి, మామ భిక్షమయ్య ముగ్గురు కలిసి అదనపు కట్నం 20లక్షలు తేవాలని తరుచు వేధిస్తున్నారని నవ్య పిర్యాదులో పెర్కోంటు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన పిర్యాదు మేరకు ముగ్గరిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోస్టర్ ను ఆవిష్కరించిన టౌన్ సిఐ తిరుమల్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. మత్తుకు బానిసైతే జీవితం చిత్తు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, బిఆర్ గౌడ్, జంగ అనిల్ కుమార్, లంకదాసరి గంగరాజు, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, కొండ్ర నాగరాజు, కుక్కముడి రాజేష్, బీట్ల సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

కాటారం, ఆగస్టు 27, ప్రభాతవార్త

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపల్లి సబ్‌సెంటర్లో గల పాలిటెక్నిక్ కాలేజ్, గొల్లపల్లిలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు మరియు మండలంలోని అన్ని గ్రామాలలో డ్రైడేలు నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పరీక్షలు కూడా నిర్వహించారు. మందులు పంపిణీ కూడా నిర్వహించారు. మందులు పంపిణీ చేసి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గొల్లపల్లి గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఇంటింటికి జ్వర సర్వేలు చేశారు. ప్రజలకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజలకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు డ్రైడేలు గురించి, సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ,



మలేరియా, టైఫాయిడ్, కలరా చికెన్ గునియా వంటి వివిధ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, కొబ్బరి బోండాలు, పాత టైర్లు, డబ్బాలు, ప్లాస్టిక్ సామాన్లు, కవర్లు ఉండకుండా చూసకోవాలని వారానికి రెండు రోజులు డ్రైడేలు ఖచ్చితంగా పాటించాలని, శుక్రవారం, మంగళవారం తప్పకుండా డ్రైడేలు నిర్వహించాలన్నారు. జ్వరము ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని వెంటనే సంప్రదించాలని తెలియజేశారు. గ్రామాలలో ఉన్న ఏఎన్‌సీ కేసులను గర్భవతులును, పీఎన్‌సీ కేసులను పరిక్షించారు. వారికి పౌష్టికాహారం గురించి తెలియజేశారు. ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాలలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు తిరుపతి రెడ్డి, సుమన్, సీహెచ్ఓ నిర్మల, ఆరోగ్య విస్తరణ అధికారులు తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ టీ సమ్మయ్య, ఏఎన్ఎంలు నాగరాణి, సునీత,పార్వతి, సరిత, సుజాత, అరుణ, ఆశాలు పాల్గొన్నారు.

## ధర్మమే గెలిచింది

**-ఎమ్మెల్సీ కవితకు బెయిల్ పట్ల**

**మహిళా నేతల సంబురాలు**

మహాదేవపూర్(కాటారం), ఆగస్టు 27, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారీ గీత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపట్ల హర్షిస్తూ సంబురాలు నిర్వహించారు. చివరకు ధర్మమే గెలిచిందని, కేసీఆర్ చెప్పినట్లు కవిత కడిగిన ముత్యమే అని, ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను ఎవరు అడ్డుకోలేరని కేదారి గీతా అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, మహిళా లోకానికి నేడు పండుగ రోజని అన్నారు. సంతోషంతో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, సీనియర్ మండల నాయకురాలు అన్నమనేని అరుణ, చిలుక సునీత, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపుతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తమ చుట్టు ఉన్న పరిసర ప్రాంతాలను దోమలు, క్రిములు, కీటకాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని నల్లబెల్లి వైద్యాధికారి డా.రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన నల్లబెల్లి పీహెచ్‌సి పరిధిలోని నందిగామ గ్రామంలో 40మందిరి వైద్య పరీక్షలు చేసి రక్తపరీక్షలు చేశారు. ఎవరికి డెంగ్యూ లేదు. ఒక 5 మంది వైరల్ ఫివర్‌తో బాదపడుతున్నారన్నారు. అనంతరం సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహంతా, డా.శృతి, సిబ్బంది కిషోర్, సాంబమూర్తి, కోమల, తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో....**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి 26మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ వైద్య శిబిరంలో డా.జయపాల్‌రెడ్డి, సిబ్బంది జయ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండం 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలి

**-పెండింగ్‌లో ఉన్న ఇంజనీర్ల ప్రమోషన్లను పూర్తిచేయాలి...**

**-జెన్కో చీఫ్ ఇంజనీర్ సిద్దయ్యకు ఇంజనీర్ల వినతి పత్రం అందజేత...**

గణపురం, ఆగస్టు 27, ప్రభాతవార్త



రామగుండంలో నూతనంగా నిర్మించే 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని కాకతీయ థర్మల్ విద్యుత్ ఇంజనీర్లు కేటిపిపి చీఫ్ ఇంజనీర్ సిద్దయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం ప్లాంట్‌లోని టీజీపిఈఏ, టీఎస్ఈఏఈఏ ఆధ్వర్యంలో సిఈకి వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లడుతూ....ఏడు సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థ ప్రమోషన్‌లు ఇవ్వకుండా మేనేజ్మెంట్ కాలయాపన చేస్తుందని అన్నారు. 2010 12 సంవత్సరానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్స్, ఇంజనీర్స్‌కి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ కాలం చెందిన కారణంగా అదే స్థానంలో జెన్కో ఆధ్వర్యంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్లు, తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ , ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం కోసం వైటీసీని సందర్శించిన తహసీల్దార్ నాగరాజు

కాటారం, ఆగస్టు 27, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను కాటారం తహసీల్దార్ ఏ నాగరాజు సిబ్బందితో కలిసి మంగళవారం సందర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం కోసం వైటీసీ భవనాన్ని సందర్శించి వసతులను పరిశీలించడం జరిగిందని తహసీల్దార్ నాగరాజు తెలపారు. ఇట్టి సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కి చేరవేయనున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. వారితోపాటు గిర్దవర్ వెంకన్న, పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం, ఆగస్టు 27, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి విచ్చేసిన గవర్నర్‌ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కోటగుళ్ళు, పాండవుల గుట్ట, మైలారం గుహలు, బుగులోని వెంకటేశ్వర స్వామి, నాపాక కొడవటంచ దేవాలయం, భూపాలపల్లి లోని రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనాలలో అవసరమైన ఎస్డిపి సింగిల్ డోనర్ ప్లేట్లెట్, పిఆర్పి పేటేట్ రిజ్ ప్లాస్మా మెషిన్స్ ను ఏర్పాటు చేసేలా చూడాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వినతిపత్రం సమర్పించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపురం, ఆగస్టు 27, ప్రభాతవార్త



ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐ.ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త

గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ అన్నారు. మండలంలోని మందపల్లి పిజితండా గ్రామాల్లో మంగళవారం యూత్ సభ్యులకి ఇండియన్ యూత్ కాంగ్రెస్‌పై ఐవైసి ఏపిపి సభ్యత్వంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతపైనే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ రవివర్మ, నర్సంపేట ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు జయరాం నాయక్, నాయకులు రాజేశ్వరచార్యులు, జంగిలి రవి, వెంకట్ రెడ్డి, కుమార్ ,శ్రీను, క్రాంతి, వివేక్, హరీష్, కృష్ణకాంత్ నేతాజీలు పాల్గొన్నారు.

# జనం రక్తం తాగుతున్న జలగలు..

**సిండికేటు పేరుతో అక్రమ దందా..**

**నెలకు కోటి రూపాయలకు పైనే అక్రమ అదాయం..**

**క్వార్టర్‌పై రూ.45నుండి రూ.50ల వరకు బాదుడు..**

**ప్రభుత్వానికి సవాల్ విసురుతున్న మద్యం వ్యాపారులు..**



**ఇల్లెందు, ఆగస్టు 27 ప్రభాతవార్త:** రక్తం మరిగిన పులి ఊరిమీద పడ్డట్లు..అక్రమ సంపాదనకు అలవాడు పడిన వ్యాపారులు జలగల్లా ప్రజల రక్తం తాగుతున్నారు.. మద్యం విక్రయించినందుకు ప్రభుత్వం వ్యాపారులకు సరిపడ డబ్బులిస్తున్నా అవి చాలవన్నట్లు అక్రమ దందాలకు తెరలేపుతున్నారు..నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వానికే సవాల్ విసురుతున్నారు..దీంతో మద్యం అలవాటు ఉన్న ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి..పట్టణాల నుండి గ్రామాల వరకు గల్లీగల్లీలో వెలిసిన బెల్ట్ షాపుల వలన పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు.. బెల్ట్ షాపులను రద్దు చేయాలని ఒకవైపు ప్రభుత్వాలను కోరుతుండగా మరోవైపు సిండికేట్‌గా ఏర్పడిన మద్యం వ్యాపారులు సామాన్యులను దారుణంగా దోచుకుంటున్నారు..

రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం ద్వారా వస్తున్న ఆదాయంలో బెల్ట్ షాపుల పాత్ర కీలకం కావచ్చు. కానీ దాన్ని అడ్డంపెట్టుకొని అడ్డదారిలో వ్యాపారం చేస్తున్న వారి వలన ప్రభుత్వానికి వస్తున్న లాభమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలను తుంగలోతొక్కి తన మార్కు చర్యలతో స్థానిక మద్యం వ్యాపారులు ఇల్లెందు పట్టణ, మండల ప్రాంతాల్లో అక్రమంగా, అడ్డగోలుగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు పట్టణంలోని 8వైన్ షాపుల్లో 7 షాపులు వచ్చాయి. కానీ పట్టణంలో ఒకే ఒక షాపు కలిగిన స్థానిక వ్యాపారులు ఆ 7షాపుల యజమానులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేసి ఆ ఏడు షాపులను సుమారు రూ.6.40 కోట్లకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇంకేముంది అక్రమంగా సంపాదించాలని పథకం రచించి వక్ర మార్గంలో మద్యం దందాను అజేయంగా అమలు చేస్తున్నారు. మందు బాబులకు అవసరమైన మ్యాన్షన్ హౌజ్, రాయల్‌స్టాగ్, ఇంపీరియల్ బ్లూ, ఎంసి, ఆఫీసర్ చాయిస్, ఓల్డ్ అడ్మిరల్, చీప్, కింగ్‌ఫిషర్ స్ట్రాంగ్, కింగ్‌ఫిషర్ లైట్ తదితర మద్యం బ్రాండ్లను వైన్ షాపుల్లో ఉంచకుండా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. సిండికేటు నిర్వాహకులు ఒక్కో క్వార్టర్‌పై 25 రుపాయలు అధనంగా తీసుకుంటూ బెల్ట్ షాపులకు విక్రయిస్తుండగా బెల్ట్ షాపుల్లో మరో రూ.20లు అధనంగా వసూలు చేస్తున్నారు. దీంతో క్వార్టర్‌పై రూ.45నుండి రూ.50ల వరకు ప్రాంతాలను, సమయాన్ని బట్టి బెల్ట్ షాపుల్లో అధనంగా చెల్లించాల్సి వస్తున్నదని మద్యం బాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో క్వార్టర్‌పై రూ.5లు, రూ.10లు చూసుకొని బెల్ట్ షాపులకు సరఫరా చేసేవారు. కాని ఇప్పుడు క్వార్టర్‌పై రూ.25లు పెంచడం దారుణమని అంటున్నారు. ఇల్లెందు పట్టణం, మండలంలోని బెల్ట్ షాపులకు సిండికేట్ వ్యాపారుల ద్వారా పట్టణంలోని గోడౌన్ల నుండి నిత్యం మద్యం సరఫరా అవుతున్నది. ఆరోగ్య, మానసిక సమస్యల కారణంగా కొందరైతే రోజువారి కూలీలు, మధ్యతరగతి ప్రజలు నిత్యం మద్యం తాగుతుంటారు. వారి బలహీనతలను ఆసరా చేసుకొని మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

### నెలకు కోటి నలభై లక్షల రూపాయలకు పైనే అక్రమ సంపాదన?

సిండికేటు వ్యాపారులు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న మద్యంపై ఎంఆర్‌పి కంటే ఒక్క క్వార్టర్, ఒక్క బీరుపై అధనంగా రూ.25లు వసూలు చేస్తున్నారు. ఇల్లెందు పట్టణ, మండల పరిధిలో సుమారు 300వందల వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు అంచనా. ఒక్క బెల్ట్ షాపులో రోజుకు సుమారు 30నుండి 100 క్వార్టర్లు, బీర్ల వరకూ అమ్ముతున్నట్లు సమాచారం. ఒక్కో బెల్ట్ షాపులో సగటున 65 వరకు క్వార్టర్లు, బీర్లు అమ్ముతున్నారని తెలుస్తోంది. ఈ విధంగా చూస్తే రోజుకు అమ్ముతున్న మొత్తం సుమారు 19,500 క్వార్టర్లు, బీర్లు. దీంతో సిండికేట్ నిర్వాహకులకు రోజు వారి వస్తున్న అక్రమ ఆదాయం సుమారు రూ.4,87,500లు కాగా నెలకు రూ.1,46,25,000లుగా తెలుస్తోంది. అయితే ప్రభుత్వ ఖజానాకు చిల్లిగవ్వకూడా వెళ్లకుండా చేస్తున్న తమ అక్రమదందాకు అడ్డు ఎవరని సిండికేట్ నిర్వాహకులు సవాల్ విసురుతున్నారు.

# విషజ్వరాల తీవ్ర విజృంభణ







-భయాందోళనలో ప్రజలు

-విస్తరిస్తున్న డెంగీ, చికెన్‌గున్యా

-వేధిస్తున్న కీళ్ళు, ఒంటి నొప్పులు

-ఇబ్బందుల్లో జ్వరపీడితులు

-గ్రామాలలో లోపించిన పారిశుద్ధ్యం

-కన్పించని దోమల నివారణా చర్యలు

-మండల, గ్రామ స్థాయి అధికారుల సమన్వయ లోపం

**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** నేలకొండపల్లి మండల వ్యాప్తంగా విషజ్వరాలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. ఒకటి, రెండు గ్రామాలు కాదు అన్ని గ్రామాల లోను ప్రజలు జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోతున్నారు. ఏఇంట్లో చూసినా ఒకరిద్దరు జ్వరాలతో బాధపడుతున్న వారే ఉన్నారు. జ్వరపీడితులు ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులకు 'క్యూ' కడుతున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వం ఆసుపత్రిలో గత రెండు రోజులుగా 350 నుంచి 400 వరకు ఓపి నమోదవుతోంది. ఇదే పరిస్థితి బోదులబండ పిహెచ్‌సిలో సైతం నెలకొంది. చలిజ్వరం, తలనొప్పి, దగ్గు, నీరసం, వాంతులు, ఒళ్ళు నొప్పులు వంటి సమస్యలతో ఆసుపత్రిలో చేరేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. రోగులతో ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతోన్నాయి. విష జ్వరాలు జనాలను పట్టి పీడిస్తున్నాయి. జ్వరాల బారిన పడితే ఒళ్ళు నొప్పులతో పాటు కీళ్ళ నొప్పులతో బాధితులు నరకం అనుభవిస్తున్నారు. ఎక్కువ మందికి డెంగీ, చికెన్‌గున్యా లక్షణాలున్నట్లు కన్పిస్తున్నాయని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. గ్రామాలలో పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడం, దోమల నివారణా చర్యలు చేపట్టకపోవడం వలననే విషజ్వరాలు విజృంభిస్తున్నాయని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు వైరల్ ఫీవర్‌లతో జనం మంచం పట్టగా ప్రస్తుతం చికెన్‌గున్యా విజృంభిస్తున్నట్లు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా ఉంది. ఏగ్రామాలలో చూసినా మురుగు నీరు నిల్వ ఉండటం, ఎక్కడి చెత్త అక్కడనే కుప్పలు, కుప్పలుగా పడివేయడం, వాటిని తొలగించే నాథుడు లేకపోవడంతో దోమలు వృద్ది చెంది ప్రజలు జ్వరాల బారిన ్డుతున్నారు. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్యన సమన్వయం లేకపోవడంతోనే గ్రామాలలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. గ్రామాలలో బాగా విజృంభిస్తున్న జ్వరాలను అదుపు చేయకుంటే ఆసుపత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి నెలకొంటుందని రోగులు ఆవేదన చెందుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి

**చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**ప్రాజెక్టు మరమ్మతుల పరిశీలన**

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



ప్రజా సమస్య ప్రతీది పరిష్కరించడానికి తన వంతు కృషిచేస్తానని నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మండలంలోని లబ్ధిదారులకు మంజూరి కాబడిన 2వ విడత కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా వారి ఇళ్ళకు వెళ్ళి లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని రెడ్డిగూడెం, మామిళ్ళవారిగూడెం, సున్నంబట్టి, తిరుమలకుంట, నందిపాడు, దురదపాడు, గుమ్మడవల్లి తదితర గ్రామాల్లోని లబ్ధిదారుల గృహాలకు వెళ్ళిన జారె మండల అధికారులు, నాయకులతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ క్రమంలో జారెకు ప్రతీ గ్రామంలో ఘన స్వాగతం లభించగా ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన జారె వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తెలపాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తుందని అన్నారు. ఏ సమస్య ఉన్నా తెలపాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రాజెక్టు మరమ్మత్తుల పరిశీలన:**

మండలంలోని గుమ్మడవల్లిలో గల పెదవాగు ప్రాజెక్టు వద్ద జరుగుతున్న మరమ్మత్తులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కట్ట తెగిపోవడంతో ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరి చేసి పనులు చేపిస్తుంది. ఈ క్రమంలో పనులను పరిశీలించిన జారె త్వరగా పనులు పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేటలో కృతజ్ఞాతాభినందన సభ

మాట నిలబెట్టుకున్న ప్రియనేస్తం ట్రస్టు
రూ 80 వేలతో మూత్రశాలల నిర్మాణం
నేడు హెచ్.ఎంకు హ్యాండోవర్ చేస్తున్న వైనం
విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు,
ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలి
పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి

**వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు, జెయు అలుమ్ని అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ల ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో సౌకర్యాలు కల్పిస్తూ హరిజన గిరిజన, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత నందిస్తున్నారు. గిరిజన గూడాలలో విద్యార్థులకు విద్యాభివృద్ధులు నేర్పేందుకు ఏకంగా కొన్ని గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేసి టీచర్‌ను నియమించి వారి అభ్యున్నతికి ఎంతగానో పాటుపడుతున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 48 మంది 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యాను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతుండే వారు. పాఠశాల ఆవరణ దాటి చెట్లలో మూత్ర విసర్జన చేసేవారు. పాములు, తేళ్ల తిరిగే ప్రాంతాలో విద్యార్థులు బురదలో వెళుతుంటే ఏమైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. ఈ క్రమంలో స్థానిక వార్త విలేకరి శ్రీమతి పెండ్యాల ఇందిరా దేవి, విద్యార్థుల సమస్యను పత్రికాముఖంగా కథనం ప్రచురించారు. దీనిని చూసి స్పందించిన పింగిలి నాగరాజు చలించి పోయి ఆ మరుసటి రోజున పాఠశాలకు విచ్చేసి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో తన ప్రియనేస్తం ట్రస్టు ద్వారా మూత్రశాలలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజు నుండే కంటైనర్ టైప్ మూత్రశాలలు నిర్మించి ప్లాట్ ఫాం ఏర్పాటు చేసి టైల్స్ కూడా అమర్చారు. వీటంతటికి సుమారు రూ. 80 వేలు తన స్వంత ఖర్చులు, కొంత మంది దాతల సహకారంతో నిర్మించారు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మూత్రశాలలను హ్యాండోవర్ చేయనున్నారు. కావున విద్యార్థుల తల్లిదులు, గ్రామపెద్దలు, అధికారులు విధిగా సకాలంలో హాజరు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు.

## హైడ్రా లాగే మనకు కావాలి వాడ్రా

-ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని హైడ్రా వ్యవస్థలాగే వరంగల్ నగరానికి వాడ్రా వ్యవస్థను కోరుతూ హన్మకొండ టిజిఒ భవనంలో ఫోరంఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో పౌర సంఘాలు,మేధావుల సమావేశం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అస్తవ్యస్థ విస్తరణ,చెరువులు, నాలాలలో వెలసిన అక్రమ నిర్మాణాలు నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేసి వరదల వంటి పెను విపత్తులకు కారణమవుతుందన్నారు.వరంగల్ నగరంలో చెరువులు,నాలాలు ఆక్రమణలకు గురయ్యాయనీ,ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ వరంగల్‌కు అవసరముందన్నారు.వరంగల్ నగర ప్రత్యేక పరిస్థితులకనుగుణంగా వాడ్రా లో నిబంధనలు పొందుపరచాలన్నారు.ఈ



సమావేశంలో తిరునహరి శేషు, ఒరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు, పెరుమాళ్ల లక్ష్మణ్, శ్రవణ్ కుమార్, వేణు, ప్రో.విజయబాబు, అనుమాండ్ల విద్యాసాగర్, జి.యాదగిరి, రాజ్మోహన్ రావు, మండల పరశురాములు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

# ఎయిమ్స్ ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలి





: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త** బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాల నియామకంలో రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఉద్యోగులు, మేనేజ్‌మెంట్‌తో వేర్వేరుగా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ లో నియమించే ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ కేసులను తీసుకోవాలన్నారు. ఎమర్జెన్సీ సేవలకు సంబంధించి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కల్పిస్తామన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి భవనాలు పూర్తి కాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి అభివృద్ధిలో చాలా ఇబ్బందికరంగా ఉన్నదన్నారు. ఇరుకు గదుల్లో రోగులకు చికిత్స అందించడం బాధాకరమన్నారు. రోగులకు కనీస సౌకర్యాలు లేకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ని భవనాల సకాలంలో పూర్తి చేయడం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లోని సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. క్యాంటీన్‌లో ఆహారంలో నాణ్యత లోపం ఉందని, తనకు ఫిర్యాదులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డా॥ వికాస్ బాటియా, అధికారులు, ఎయిమ్స్ సిబ్బంది, ఉద్యోగులు తదితరులున్నారు.

## సమాజ హితం కోసం వార్తలు రాసే వాడే జర్నలిస్టు

: ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త** సమాజ హితం కోసం వార్తలు రాసే వారే జర్నలిస్టు అని ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపురంకు వచ్చిన సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు పూలబోకేలు, శాలువాలను వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులను కొనుగోలు చేసిన వారు ఎలా జర్నలిస్టులు అవుతారని, నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం కోసం దృష్టి సారించారన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న, పెద్ద పత్రికల మధ్య



ఉన్న సమస్యలు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల వంటి వాటిపై స్పష్టతను ఇవ్వబోతామన్నారు. గతంలో కొందరు వార్తలు రాయకుండానే జర్నలిస్టులుగా చలామణి అవుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం 700 కోట్లతో ఆరోగ్యశ్రీ పథకంలో బకాయిలు పెట్టినందున ప్రైవేటు ఆస్పత్రులు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి బకాయిలు చెల్లించనుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, తదితరులున్నారు.

# ములుగు వార్త

## సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గబ్బేట బాబు

రాయపర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :



వర్ధన్నపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్‌రావును కాంగ్రెస్‌పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మండల నాయకులు ఉల్లెంగుల యాదగిరితో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కందికట్ల రాజయ్య, చెడుపాక యాకయ్య, జలగం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొంకపాక గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం కార్యక్రమం

పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త



వరంగల్ సిపి ఆదేశాల మేరకు మంగళవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో గంజాయి, డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి పాటల ద్వారా నేరరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే అవగాహన కల్పించామని పర్వతగిరి ఎస్ఐ తెలిపారు.

## సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గబ్బేట బాబు

రాయపర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :



వర్ధన్నపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్‌రావును కాంగ్రెస్‌పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మండల నాయకులు ఉల్లెంగుల యాదగిరితో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కందికట్ల రాజయ్య, చెడుపాక యాకయ్య, జలగం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు యుఈసీ పేస్కేల్స్, డీఏ, హెచ్ఆర్ఏ కలిపి వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డా.శ్రీధర్‌కుమార్ లోధ్ అన్నారు. మంగళవారం కేయూలోని ఫార్మసీ కళాశాలలో జరిగిన యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్శిటీలను నిర్వీర్యం చేసిందని స్వయంగా ప్రకటించిన సీఎం ప్రజాపాలనలో ప్రతీ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందని మాటిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల వ్యవధిలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు వెంటనే యుఈసీ పేస్కేల్ అమలుచేయాలని మంత్రివర్యులను, ఎమ్మెల్యేలను, ఇతర ప్రభుత్వ పెద్దలను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడం శోచనీయం అన్నారు. విశ్వవిద్యాలయాలలో బోధనతోపాటు విభాగాధిపతులుగా, హాస్టల్ వార్డెన్స్‌గా ప్లేస్మెంట్ అధికారులుగా, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లుగా కళాశాలల ప్రిన్సిపాల్స్‌గా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్లుగా స్టూడెంట్ వెల్ఫేర్ డీన్స్‌గా పరీక్షల విభాగంలో అడిషనల్ కంట్రోలర్స్ అండర్ కంట్రోలర్స్ గా అనేక విధులు నిర్వర్తిస్తూ విశ్వవిద్యాలయాల బాధ్యతలను తమ భుజస్కంధాలపై మోస్తున్న తమకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా అన్యాయానికి గురవుతూ చాలీచాలని వేతనాలతో జీవితాలను కొనసాగిస్తూ తెలంగాణ వస్తే తమ జాబ్ పర్మినెంట్ అవుంతుందని ఆశాభావంతో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పనిచేస్తు వచ్చారని తెలిపారు. తెలంగాణ



వచ్చాక కూడా గత ప్రభుత్వం తమను విస్మరించిం జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు మొండిచేయి చూపించిందని గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గత సీఎం విశ్వవిద్యా లయాలను కావాలనే నిర్లక్ష్యం చేయడంలో భాగంగా వారి రెగ్యులరైజేషన్ ప్రక్రియను విస్మరించారని కాంట్రాక్టు అధ్యాపకులు వాపోయారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంఐ మాకు పూర్తి నమ్మకం ఉందని, ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్, కోదండరాం, ప్రొ.హరగోపాల్ తదితరులపై పూర్తి నమ్మకం ఉందని, ఖచ్చితంగా తమకుయుజీసీ పేస్కేల్ అమలుచేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాలయాపన లేకుండా యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను పరిష్కరించి తద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలని వారు కోరారు. వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగాలకు భద్రత కల్పించిన తరువాతనే ఉద్యోగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14విశ్వ విద్యాలయాల్లో మొత్తం అధ్యాపక పోస్టుల ఖాళీలు 2105ఉండగా కాంట్రాక్టు వ్యవస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధ్యాపకులు కేవలం 1445మత్రమేనని తెలిపారు. తమ పోస్టులకు రక్షణ కల్పించి వాటిని పక్కకు పెట్టి తరువాత మిగిలిన పోస్టులకు ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు ఇస్తే బాగుంటుందని తెలిపారు. విద్యారంగంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొ.హరగోపాల్, ప్రొ.కోదండరాం లతో కూడిన మేధావి వర్గంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ సమస్యలను సవివరంగా వివరించినప్పటికీ ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారంతో కొంతమంది అధికారులు కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను పక్కదారి పట్టించడంకోసం చేస్తున్న ప్రయత్నాలను మాటలను వినకఉండా వాస్తవాలను గ్రహించి వెంటనే కాంట్రాక్టు అధ్యాపకులకు యుజీసీ పే స్కేల్స్, డీఏ, హెచ్ఆర్ఏ కలిపి వేతనాలతో కూడిన ఉద్యోగ భద్రత ప్రక్రియను పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. లేనట్లయితే యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తూర్పాటి వెంకటేశ్, డా.సంగీత్‌కుమార్, శశిధర్, డా.సుకన్య, డా.బ్లెస్సీ, ప్రియాంక, సాయితరుణ్ పాల్గొన్నారు.

## కేయూ కి రెగ్యులర్ వీసీని నియమించి సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27 ప్రభాతవార్త :*

కేయూ కు రెగ్యులర్ వీసీని నియమించి యూనివర్శిటీలో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. కేయూలో విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ యూనివర్శిటీకి రెగ్యులర్ వీసీని నియమించి సమస్యలను పరిష్కరించాలని, కేయూలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భరీనతచేయాలని, పీజీ చేసిన విద్యార్థు లకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయక పోవడంతో యూనివర్శిటీ అధికారులు విద్యార్థులకు సర్టిపికెట్స్ ఇవ్వక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వివిధ డిపార్ట్మెంట లో ఉన్నన సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు కోర్స్ ఫీజులు పెంచడం జరిగిందని, తక్షణమే ఫీజులు తగ్గించాలన్నారు.హాస్టల్ విద్యార్థులకు



నాణ్యమైన భోజనం పెట్టాలని, హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు అనేక సమస్యలు ఉన్నాయని ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదన్నారు. తక్షణమే హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీకి ఎక్కువ బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సమావేశం లో నాయకులు భరత్‌రాజ్, అశోక్, రత్నాకర్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయానికి పరీక్షల విభాగం గుండెకాయ

-రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27 ప్రభాతవార్త** :విశ్వవిద్యాలయానికి పరీక్షల విభాగం గుండెకాయ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. ఎంపికచేసిన బోధనేతర ఉద్యోగుల నాలుగు వారాల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాంలో భాగంగా చివరి వారం యూనివర్శిటీ ఆక్ట్, స్టాట్యూటూట్స్ విశ్వవిద్యాలయ రోజువారి పరిపాలన, అకౌంట్స్, ఆడిట్ మాడ్యూల్‌లో పరీక్షల విభాగం అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ విభాగ సెమినార్ హాల్‌లో ఉపన్యాసం చేశారు. వివిధ స్టేజీలను పవర్‌పాయింట్ ద్వారా ఉద్యోగులకు తెలియచేశారు. విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, తీసుకొని వచ్చిన మంచి సంస్కృతులు, విభాగంలో తీసుకొని వచ్చిన సంస్కరణలు, మూల్యాంకనం, పరీక్షల నిర్వహణ, ఫీజుల చెల్లింపు, ధ్రువపత్రాల పంపిణీలో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. కార్యక్రమంలో సెల్ట్ సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు, డా.కోలాశంకర్ పాల్గొన్నారు.

## యూనివర్శిటీ రిజిస్టర్ కళాశాల ప్రిన్సిపల్ బిఓఎస్‌డీన్‌లు రాజీనామా చేయాలి

**ప్రభాతవార్త-బాలసముద్రం:** తెలంగాణ రాష్ట్రలా ఎంట్రన్స్ సెట్ వెబ్ ఆప్షన్లు నేటితో మొదలవుతుండగా అందులో కాకతీయ యూనివర్శిటీ న్యాయకాల లేకపోవడం విద్యార్థులను ఆగ్రహవేషులకు గురిచేసింది వెంటనే ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ,పిడిఎస్‌యు కమిటీ ఆధ్వర్యంలో రిజిస్టర్ ఆచార్య మల్లా రెడ్డికి వినతిపత్రం అందించి సమస్యపై వివరించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అద్యక్షులు స్టాలిన్, పిడిఎస్‌యు హనుమకొండ నగర అధ్యక్షులు రంజిత్ మాట్లాడుతూ యూనివర్శిటీ అధికారుల నుండి నిర్లక్ష్యపు సమాధానాన్ని విద్యార్థులు ఎదుర్కొన్నారని అటు కళాశాల ప్రిన్సిపల్ యూనివర్శిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పది రోజుల ముందుగా కళాశాల అఫియేషన్ ఫీజు కట్టకపోవడంతో ఆడ్మిషన్లు రద్దు అవుతాయని మేము హెచ్చరించినప్పటికీ నేడు ఆడ్మిషన్లు రద్దయాని ఆరోపించారు.యూనివర్శిటీ న్యాయకళాశాలలో కనీస విద్యా వసతులైన హాస్టల్, మూట్ కోర్ట్ హాల్, సెమినార్ హాల్ సరిపోను రెగ్యులర్ అధ్యా పకులు లేకపోవడం న్యాయక లక్షల అడ్మిషన్ల రద్దుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వెంటనే యూనివర్శిటీ న్యాయ కళాశాల గుర్తింపు రద్దుకు బాధ్యత వహిస్తూ యూనివర్శిటీ రిజిస్టర్ కళాశాల డీన్ ప్రిన్సిపల్ బిఓఎస్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని,యూనివర్శిటీలకు వెంటనే రెగ్యులర్ వీసీలను నియమించాలని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు అరుణ్, రాకేష్, ఉదయ్, వంశీ, దిలీప్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారించాలని వినతి

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*



కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ కార్యాలయం హన్మకొండలో మంగళవారం తెలంగాణ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియూసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల భిక్షపతి, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు పుల్లా రమేష్, ఉద్యోగుల సంఘం నాయకులు వినయ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని,ఇతర సమస్యలను పరిష్కరించాలని,వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ అడ్మానిస్ట్రేషన్ కమిషనర్ విపి గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఉద్యోగంపని చేస్తూ మరణించిన వారి కుటుంబసభ్యులకు ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని,కార్మికులు చనిపోతే మట్టి ఖర్చు కింద 30వేల రూపాయలు ఇవ్వాలని,అదేవిధంగా కార్మికులందరికీ పనిముట్లు, సేఫ్టి కోసం పరికరాలు అందజేయాలని అదేవిధంగా ప్రైవేట్ సానిటరీ ఔట్సోర్సింగ్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని,కార్మికుల పైన కక్ష సాధింపు చర్యలు చేయకూడదని, ఇతర అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కమిషనర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు.

## ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కె.శ్రావణ్‌కుమార్

*రాయపర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



రాయపర్తి మండలంలో నూతన ఎస్ఐగా కె.శ్రావణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. హన్మకొండలో ఎస్ఐగా పనిచేసిన శ్రావణ్‌కుమార్ రాయపర్తికి బదిలీపై వచానచరు. ఇటీవలే స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలియచేవారు. మండల ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టానికి విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించిన వారిపై చర్యలు తప్పవన్నారు. మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా సహకరించాలని కోరారు.

# నిర్మాణ రంగ వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు ఇన్సూరెన్స్ సంస్థలకు ఇవ్వరాదు

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

**-హనుమకొండ కలెక్టరేట్ ఎదుట**

**సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*




తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని,వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులు దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు.యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు.నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ అడ్వైజరి కమిటీని ఏర్పాటు చేయాలి ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు పిలవరాదు అంటూ పెద్ద ఎత్తున దారి పొడుగున నినాదాలు చేశారు.అనంతరం కలెక్టరేట్ ఎదుట గంటపాటు నినాదాలు చేస్తూ ధర్నా చేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది భవన,ఇతర నిర్మాణ కార్మికులు 54వృత్తుల్లో పనులు చేస్తున్నారని వీరంతా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వార్గలకు చెందిన పేదలని తెలంగాణ రాష్ట్రంలో 2007లో వెల్ఫేర్ బోర్డును ప్రకటించి 2009 నుండి భవన నిర్మాణ కార్మికులకు 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వీరికి చెందిన సంక్షేమ పథకాల అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రయత్నం చేస్తూ టెండర్లకు ఆహ్వానిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న, ఆఫీస్ బేరర్స్ పుల్ల అశోక్, ఆలకుంట యాకయ్య, కూన రాజేష్, లింగమూర్తి, మల్లయ్య, రాజు, సుధాకర్, వెంకటేష్, ప్రభాకర్, సూర్యనారాయణ, వెంకటేశ్, వనజ, శ్రీవాణిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వంటలక్క అంత్యక్రియల్లో చెన్నూరు ఎమ్మెల్యే

*భీమదేవరపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :*



మండలంలోని వంటకాల్లో పెరుగాంచిన ముష్క లక్షమ్మ అంత్యక్రియల్లో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొన్నారు. సోమవారం రోజున అర్థరాత్రి అనారోగ్యంతో ముష్క లచ్చమ్మ మృతి చెందారు. మృతురాలు మొదటి కుమారుడు ముష్కే రవీందర్ గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మెల్యే వివేక్ గన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గన్మెన్ తల్లి మృతి చెందడంతో మృత దేహానికి ఎమ్మెల్యే వివేక్ పూల మాలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, ఎంపిటీసీ బొల్లంపల్లి రమేష్ అంత్యక్రియల్లో తదితరలు వంటలక్క అభిమానులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ వన్ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



టిజిఎస్ఆర్‌పిటిసి వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు అనగా 28.08.2024 బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వరంగల మోహన్ రావు తెలిపారు.బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు.హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాల,సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు.ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా 9959226047ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

## నకిలీ పురుగుల మందును అమ్మిన యాకూబ్ ఆగ్రో ఏజెన్సీ లైన్స్ రద్దు చేయాలి

*పర్వతగిరి, ఆగస్టు 27,ప్రభాతవార్త*



నకిలీ పురుగుల మందును అమ్మిన యాకూబ్ ఆగ్రో ఏజెన్సీ లైన్స్ రద్దు చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పార్టీల రైతు సంఘాలు డిమాండ్ చేశాయి.మంగళవారం పర్వతగిరి తహసీల్దార్‌కి ప్రతిపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో వినితిపత్రం అందించారు.రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అఖిలభారత రైతు సభ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ పర్వతగిరి మండలం పెద్దతండాలోని యాకూబ్ షావలి ఆగ్రో ఏజెన్సీ నకిలీ పురుగుల మందులు అమ్ముతున్న స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే యాకూబ్ షావలి ఆగ్రో ఏజెన్సీ యజమాన్యం నకిలీ పురుగుల మందులు 15మంది రైతులను కొనుగోలు చేసేవదాకా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కట్ట వీరభద్రయ్య, బిసి నాయకులు దొమ్మటి వీరస్వామి, రైతు సంఘం నాయకులు కే.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఇంటర్నెట్‌లో ఆర్టీసి కార్గో ప్రారంభం

*పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని చౌరస్తాలో గల స్కై ఇంటర్నెట్‌లో ఆర్టీసి కార్గో సేవలు మంగళవారం వరంగల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పవన్‌కుమార్ ప్రారంభించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తక్కువ సమయంలో కొరియార్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. వ్యాపారస్తులు, రైతులు, మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వరంగల్ రీజియన్ సేల్స్ లీడర్ ఎస్.రామయ్య, కార్గో ఏజెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**-వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

*పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త*




పర్వతగిరి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కోల్‌కత్తా డాక్టర్ పై జరిగిన హత్యాచారం చేసిన నిందితులని తక్షణమే ఉరితీయాలని డిమండ్ చేస్తూ వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ తీశారు. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొని మట్లాడుతూ గత వారం ఆగస్ట 9 తేదిన కోల్‌కత్తాలో అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్‌కి గురిచేసిందన్నారు. ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ట్రైనే పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు. నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున కాలేజ్ సెమినార్ హాలులో కనిపించిందన్నారు. ఈ మృతదేహన్ని పోస్టుమార్టం చేసి చూస్తే నివేదికలో ఆమె పెదవులు, గొంతు, ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా ఆమె కళ్లు, నోరు, ప్రైవేటు భాగాల నుంచి రక్తస్రావం అయినట్లు నివేదికలో తెలిందన్నారు. ఇదే కాకుండా ఆమె శరీరంలో 150 మిల్లీ గ్రాముల వీర్యం గణనీయమైన స్థాయిలో కనిపించినట్లు పోస్టుమార్టం నివేదిక తేసిందన్నారు. ఈ విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రు హైకోర్టులో వెల్లడించడం జరిగింది. కావున ఇది ముమ్మాటికి సామూహిక అత్యాచారామని అన్నారు. ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కత్తా పోలీసులు నిర్లక్ష్యం చేశారు. కావున సిబిఐకి అప్పచెప్పి వైద్యురాలు కుటుంబకు న్యాయం చేసి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కమిటీ రామ్య, శ్రీఅఖ్వక, దీక్ష, నాయకులు ఉల్లెంగుల సిద్దు, దామసాని సంతోష్కఉమార్, రమాసాని సుమంత్, రాచా, ప్రదీప్, ముదురుకోళ్ల అభి, వేల్పుల చరణ్, మండల రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంఘాలపై వివోఏలకు శిక్షణ

*పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మథర్ థెరిస్సా మండల సమాఖ్య ఆధ్వర్యంలో కిషోర బాలికల సంఘాల గురించి వివోఏలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఎంపివో శంకర్‌నాయక్ హాజరై మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు ఉన్న బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేసి వారి యొక్క హక్కులు, వారే పొందే విధంగా వారిని తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ సంఘాలు బాల్య వివాహాలు అరికట్టడానికి, వారి యొక్క ఆరోగ్య సమస్కలు పరిష్కారం కొరకు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు పొందడానికి సంఘాల ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు రమాదేవి, కాంతయ్య, రవీందర్‌రాజు, సుధాకర్, వీవోఏలు ఎంఎస్‌వోబీ నాగమణి భాగ్యలక్ష్మి, లత, మండల సమాఖ్య సిబ్బంది హాజరయ్యారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ సెలక్షన్స్

*ప్రభాతవార్త-సుబేదారి:*



ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటవ తారీకు నా సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్స్‌ని హనుమకొండ బస్టాండ్ ఎదురుగా గల జెఎన్ఎస్ గ్రౌండ్స్‌లో ఉదయం నిర్వహిస్తారని ఒక ప్రకటనలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ సెక్రెటరీ శ్యాంప్రసాద్ వెల్లడించారు.ఈ అవకాశాన్ని 14 సంవత్సరాల లోపు గల బాలబాలికలు వినియోగించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి వెళ్లే జిల్లా జట్టుకు ఎంపికై ఎంపిక అయ్యేవిధంగా సంసిద్ధత కావాలన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

*ప్రభాతవార్త-సుబేదారి:*



హనుమకొండ 51వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ 51 డివిజన్ అధ్యక్షులు కొండా నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో బిపి షుగర్ థైరాయిడ్ మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు వైద్యులు ఆరోగ్యము పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకున్నారని ఒక ప్రకటనలో కొండా నాగరాజు అన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం హర్షణీయం

### నన్నపునేని నివాసంలో మిన్నంటిన సంబరాలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ ఆగస్టు 27, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బాంబులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ సరైన ఆధారాలు చూపకుండా లిక్కర్ కేసులో 166 రోజులు కవిత మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచడం జరిగింది. ఇన్ని రోజులు అక్రమ కేసులు పెట్టి ఉంచిన తరువాత ఈరోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో నిజం గెలిచి బెయిల్ మంజూరు కావడం హర్షనీయమని ఈ రోజు కవిత కడిగిన ముత్యంల బయటికి రావడమే కాకుండా రానున్న రోజుల్లో కూడా నిజం, న్యాయం గెలిచే క్రమంలో కవితక్కా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా కోర్టుల మీద అవగాహన లేని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుప్రీంకోర్టు తీర్పును తప్పుపట్టడం సిగ్గుచేటు అని బీజేపీ ప్రభుత్వం కేసీఆర్‌ను ఎదురుకునే దమ్ములేక వారి కుటుంబ సభ్యుల మీద అక్రమ కేసులు పెట్టడం సబబు కాదని ఈ రోజు ఈడీ పై కూడా సుప్రీం కోర్ట్ చివాట్లు పెట్టింది ఎందుకు ఈ కేసులో విచారణ పూర్తి అయినా కూడా ఎందుకు ఆలస్యం చేసారు. ఈ దశలో కవితను జ్యుడిషియల్ కస్టడీలో ఉంచడం కరెక్ట్ కాదని 493 మందిని కూడా విచారించగా ఇలా ఆలస్యం చేయడం సరికాదని సుప్రీంకోర్ట్ ఈడీపై విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, మాజీ మార్కెట్ ఛైర్మన్, టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







## భారతీయ జనతా పార్టీలో చేరండి...

### వికసిత భారత్‌లో పాలు పంచుకోండి : రావు పద్మ



ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ హంటర్ రోడ్‌లోని వేద ఫంక్షన్ హాల్‌లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అధ్యక్షతన మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యశాల(వర్క్ షాపు) నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి నాయకులు నిజామాబాద్ ఎమ్మెల్యే దాన్పాల్ సత్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. సమావేశాన్ని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ యొక్క సమావేశంలో బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, ఒంటెరు జైపాల్, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, డాక్టర్ కాళిప్రసాద్, రావుల కిషన్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పులి సర్జోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్‌పి జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా బాధ్యులు డి.అమర్నాథ్‌రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్, రత్నా లక్ష్మి, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ స్థానిక సంస్థలు గెలవాలంటే సభ్యత్వాలు పెంచుకోవాలి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలన్నారు. సభ్యత్వాలు పెరిగి, పార్టీ బలపడితేనే రాబోయే రోజుల్లో బిజెపి తెలంగాణలో అధికారం చేపట్టగలదన్నారు. పార్టీ ఇచ్చిన సూచనల మేరకు కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ బిజెపి సభ్యత్వాలను మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. ఒక్కొక్కరు సుమారు 100మందికి పార్టీ సభ్యత్వం ఇప్పించాలన్నారు. తెలంగాణలో బిజెపి జెండా ఎగరాలంటే పార్టీ పటిష్టం కావాలన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సభ్యత్వాలు చేయాలన్నారు. జాతీయ, రాష్ట్రం మరియు జిల్లా స్థాయిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సేకరణ కార్యక్రమం ప్రారంభించుకున్నామన్నారు. బిజెపి అంటే కుటుంబాలు, వ్యక్తుల కోసం పనిచేసేది కాదు. దేశం కోసం, సమాజం కోసం పని చేసేది అన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### బుద్దారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా...

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం, ఆగస్టు 27, ప్రభాతవార్త

మండలంలోని బుద్దారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని బుద్దారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలోని పర్వత వర్దిని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ. 5 లక్షలతో నూతనంగా నిర్మించనున్న యాదవ కమ్యూనిటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చివరగా రూ. 9.70 లక్షలతఓ బుద్దారం గ్రామం నుండి రామన్నగూడెం తండా వరకు నూతన బీటి రోడ్డు నిర్మాణం మరియు రూ. 297 లక్షలతో రోడ్డు వద్ద కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజాపాలనలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండ్ర ఆగమారావు, మాజీ వైస్ ఎంపీపీ నేని అశోక్, పిఎసిఎస్ ఛైర్మన్ కన్నబోయిన కమార్ యాదవ్, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## తప్పుగా ఎల్ ఆర్ఎస్ ఫ్లెక్సీ ప్రదర్శన

### టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటాం

### జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ ప్రభాతవార్త :

అనాధారిక.. లే ఔట్లు ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఈనెల 25వ తేదీ కట్టిన ఫ్లెక్సీలో పొరపాటున అధికారికంగా ప్రకటించని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజన ముద్రను ప్రదర్శించడం జరిగిందని, పొరపాటున గుర్తించిన వెంటనే అట్టి ఫ్లెక్సీని తొలగించి వాటి స్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో ఉన్న ఫ్లెక్సీని ప్రదర్శించడం జరిగింది. ఇందుకు బాధ్యులైన టౌన్ ప్లానింగ్ అధికారులకు మెమోలు జారీ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఓ ప్రకటనలో తెలిపారు.

## యెలుగం శ్రీనివాస్ మృతికి సంతాపం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

### కుటుంబ సభ్యులకు ఆత్మీయ పరామర్శ



పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ ప్రభాతవార్త :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడలో మాజీ కార్పరేటర్ యెలుగం శ్రీనివాస్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించగా ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధరరావు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతులు ఎలాంటి ఆపద సమయాల్లో నైనా ఎల్లవేళలా మీకు అండగా ఉంటారని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత గోపాల్ నవీన్ రాజ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్య డ్రాపౌట్ విద్యార్థులకు వరం లాంటిది

భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త

సార్వత్రిక విద్య డ్రాపౌట్ విద్యార్థులకు ఓ వరం లాంటిదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా మంగళవారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో కోర్సు పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిజిఈ మండల రవీందర్‌రెడ్డి, డిసిఈబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరం భద్రయ్య, మండల నోడల్ అధికారి అశోక్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, ఎంఈఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# షరతులు తొలగించి రుణమాఫీ చేయాలి

**- కలెక్టరేట్ ముందు రైతుసంఘం ధర్నా**

*జనగామ టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త :*
ఎలాంటి షరతులు లేకుండా రెండులక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయన్న ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల రుణం మాఫీ చేయాలని డిమాండ్‌చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ రహిత్‌సింగ్‌కు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈసంరద్భంగా రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసాయన్న మాట్లాడుతూ



రైతులకు పంద్రాగస్టులోపు ఏ ఒక్కరు కూడా బకాయిలేకుండా రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆధార్‌కార్డులో తప్పులు, రేషన్‌కార్డులో తప్పులు, రెండులక్షలకు ఎక్కువ ఉన్నటువంటి వారు మిగతా బకాయిలు చెల్లిస్తేనే రెండులక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి కొర్రీలు పెట్టడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం షరతులు లేనిరుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీకెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్, రాష్ట్ర నాయకులు పాతూరి సుగుణమ్మ, పట్టణ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు సోమయ్య, నాగలక్ష్మీ, నాగరాజు, సంఘం నాయకురాలు గుగులోతు సఖి, నాయకులు బి.వెంకటేశ్వర్లు, గుర్రం మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన సేవ

*చిల్పూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణమాసం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని మంగళవారం దేవాలయంలో విశ్వక్సేనపూజ, పంచామృత వివిధ ఫలపుష్పాదులతో అభిషేక సేవ, శ్రీకృష్ణావతార అలంకరణ సేవ, ఆరగింపు ప్రబోధిక నక్షత్ర హారతి, అష్టదళ పాదపద్మారాధన సేవ, సాయంకాలం శ్రీకృష్ణ ఉయ్యాల సేవా కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు పొందారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈవో ఎస్.మోహన్‌బాబు, కె.మహోన్, ఆలయ శాశ్వత ధాత మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచారి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :*
మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఆకస్మికంగా మరణించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ నాయకుడు నల్లనాగుల వెంకటచారి పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం అందచేశారు. భవిష్యత్‌లో కరుణాకర్ పిల్లల చదువుల నిమిత్తం సహాయం చేస్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఏదైనా సహాయంలో తన వంతు సాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు హాజరయ్యారు.

**- బల్ల శ్రీనివాస్ ఆర్థికసాయం..:** కట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఆకస్మిక మృతిపట్ల విషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మృతుడి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థికసాయం అందచేశారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఏదైనా సహాయంలో తన వంతు సాయం చేస్తానని తెలిపారు. భవిష్యత్‌లో కరుణాకర్ పిల్లల చదువుల నిమిత్తం సహాయం చేస్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు.



## గణేష్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

**-ఎస్ఐ లింగారెడ్డి**

*పాలకుర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో గణేష్ ఉత్సవాల కమిటీ గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానికపోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుమీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధులోల విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్లపేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలని, మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలని తెలిపారు. మండపాలలో ఎలాంటి మండేపదార్థాలు,టపాకులు ఉంచరాదని, మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలని, మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, చిన్నబాక్సులు, మైకు కొరకు స్థానిక ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్‌శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. అధిక శబ్ధం వచ్చేలా పాటలు పెట్టరాదని, అలాగే భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలని, రాజకీయ ప్రసంగాలు, స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్‌స్పీకర్లను ఉపయోగించకూడదన్నారు. మండపం వద్ద మద్యపానియాలు తీసుకోకూడదని తెలియచేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి హుందాగా వ్యవహరించాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



సీఎం రేవంత్‌రెడ్డి హుందగా వ్యవహరించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి హుందగా వ్యవహరించాలని అన్నారు. రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందన్న నివేదిక ఆధారంగా పల్లాపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలను హైడ్రామాకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పల్లాపై కేసులు కొత్తేమీ కాదని, తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో కేసులు నమోదు కావడం జరిగిందని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులపై తప్పుడుకేసులు పెట్టడం మానుకోవాలని డిమాండ్‌చేశారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఎమ్మెల్యేను కలిసిన వీఆర్ ఫౌండేషన్ కన్వీనర్

*పాలకుర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని వీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ మొలుగూరి యాకన్నగౌడ్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు గొడుగుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. ఈవిషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిరుపేదలకు పేద విద్యార్థులకు వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని యాకయ్య తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి పులిగణేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు

**- ఆర్యన్ శాస్త్ర డ్యాన్స్ అకాడమీ**

*పాలకుర్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని ప్రముఖ ఆర్యన్ శాస్త్ర డ్యాన్స్ అకాడమీ భువనగిరి జిల్లా స్వర్ణగిరిలో కీర్తి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు ఫంక్షన్‌లో పాల్గొని ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వారికి ప్రశంస పత్రం అందచేశారు. అనంతరం ఆర్యన్ అకాడమీ నిర్వాహకురాలు పాము సౌమ్య మాట్లాడుతూ పాలకుర్తి విద్యార్థులు మంచి ప్రతిభా సామర్థ్యాలు కనబరిచినందుకు సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో నాట్యంలో మరింత ఉన్నత స్థితికి తీసుకవెళ్లడానికి ప్రయత్నం చేస్తామని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరెన్నో అవార్డులను గెలువడానికి కృషిచేస్తానని తెలిపారు.

## ప్రమాణ స్వీకార సభకు బయలుదేరిన సేవాలాల్ సేన

*తరిగొప్పుల, ఆగస్టు 27 ప్రభాతవార్త :*
సేవాలాల్‌సేన త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కమిటీ పర్యవేక్షణలో నూతనంగా నియమితులైన సేన సైనికుల ప్రమాణ స్వీకార సన్మాన మహోత్సవ సంకల్పసభను విజయవంతం చేయడంకొరకు మండల కేంద్రం నుంచి జిల్లాకేంద్రానికి సేవాలాల్‌సేన మండల అధ్యక్షుడు సభావత్ ఆల్‌పతి నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం బయలుదేరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముడావత్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు ప్రవీణ్, సలహాదారులు భూక్య జానునాయక్, భూక్యరవి, సభావత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



### ఉప్పలయ్య హోటల్‌కు జాతీయ గుర్తింపు వచ్చినందుకు

# అభినందిన నల్లా భారతి దంపతులు

*నర్సంపేట, ఆగసుటన 27, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని సుభాష్ రోడ్‌లో గల ఉప్పలయ్య హోటల్‌కు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చినందుకు అభినందనలు తెలియజేశారు. నర్సంపేట పట్టణలోని ఉప్పలయ్య హోటల్‌కి భారత సర్కారు గుర్తింపు సర్టిఫికేట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హోటల్ యజమాని జెల్ల శ్రీనివాస్ దంపతులకు నల్లాభారతి సుధాకర్ రెడ్డి దంపతులు వారి స్వగృహంలో నూతన వస్త్రములు పెట్టి స్వీట్ ఇచ్చి వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రెండు నెలల క్రితం మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ రీజినల్ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ సభ్యులు ఈ హోటల్‌కి



వచ్చి భోజనం చేసి బాగుందని తెలియజేసి మళ్లీ ఈ నెల 12వ తేదీని మరోసారి హోటల్‌కి వచ్చి మీ హోటల్‌కి అవార్డు వచ్చిందని చెప్పి శ్రీనివాస్‌కు సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా భారతి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో 30 సంవత్సరాల క్రిత రెండు హోటళ్లు ఉండేవని ఆ రోజుల్లో శ్రీనివాస్ తండ్రి ఉప్పలయ్య హోటల్ పెట్టి వారి కుటుంబ సభ్యులు అంతా వారే స్వయంగా వంట చేసి వడ్డించేవారని, వారి కుటుంబ జీవనోపాధితో పాటే ఎంతోమందికి తక్కువ ఖరీదుతో భోజనం పెడుతున్నారని అలా చేస్తూ వచ్చిన వారి కష్టానికి ఈ రోజు తగిన గుర్తింపు లభించిందని తెలిపారు. మనం ఎంచుకున్న మార్గంలో కష్టపడుతూ పోతే ఏదో ఒక రోజు తగిన గుర్తింపు వస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అని కొనియాడారు. ఇకముందు కూడా సుచిశుభ్రత కలిగిన ఆహారాన్ని అందరికీ అందించి వారి నాన్న గారి పేరు కాపాడాలని, అందరి మన్ననలు పొందాలని కోరారు.




## బాధిత కుటుంబానికి పరామర్శ

*చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పున్నం రాజు(38) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్‌లు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మండల అధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అద్యక్షురాలు బండి పద్మ, అక్కల్‌చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కయాజ్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్, కోల విజయ్, వీరభద్రయ్య, పర్కాల కొమురయ్య, తేజావత్ శివ, బాధవత్ సురేష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**-సిద్దార్థ ఉపాధ్యాయులు విద్యార్థుల సంతాపం....**

కాగా మృతుడు రాజు మండల కేంద్రలోని సిద్దార్థ హైస్కూల్లో బస్సు డ్రైవర్, కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, డ్రైవర్ రాజు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. రాజు మృతి పాఠశాలలకు తీరని లోటు అని 13 సంవత్సరాలు తన సేవలను అందించాలన్నారు. రాజు మృతి పట్ల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి ఊంజలు సేవ

*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*



స్థానిక భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పర్వదిన సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కృష్ణుడికి ఊంజల్ సేవ, శ్రీ కృష్ణాష్టోత్తరపూజలు భక్తులచే శ్రీలక్ష్మి అష్టోత్తర విష్ణు సహస్రనామ పారాయణ, కృష్ణాష్ట కం పారాయణము చేయించారు. అనంతరం శ్రీకృష్ణుడు నల్లని వాడు విశ్వంలో ఈ రోజు అయిదు ఆయుధాలు చక్రంతో కాంతివంతంగా శ్రీమహావిష్ణు అవతారం శఖంతో ప్రతిధ్వనిస్తే విశ్వం అంత గంభీరమైన శబ్దంతో గదా స్వరూపుడై కృష్ణ భగవానుడు జన్మ వృతాంతం తెలిపారు. ఊంజల్ సేవలో ఉయ్యాలో శ్రీ స్వామి వారిని ఉయ్యాలా పాటలతో జోల పాటలతో శ్రీకృష్ణ జన్మాష్టమి శుభ వేడుకలు ఘనంగా జరిగాయని ఆలయ అర్చకులు రామానూజా

చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, వెంశెట్టి, శ్రీనివాస్, శ్రీవిద్య, శ్రీకర్, పద్మ, రంగనాథ్ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదముతో కార్యక్రమం జయప్రదంగా జరిగింది.

## అపరిశుభ్రతే అంటువ్యాధుల వ్యాప్తికి కారణం

*నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త*



అపరిశుభ్రత మాలంగానే అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఎంపీడీవో గడ్డం దయాకర్ అన్నారు. మండలంలోని చిన్న కోర్పోల్ గ్రామంలోని పంతులు తండాలో ఓ వివాహిత మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారిణి అర్చన తెలిపారు. అలాగే పంతులు తండాతోపాటు బొల్లికొండ గ్రామంలో ఒకరికి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కావడంతో దోమల మందు పిచికారి చేయడం జరిగిందన్నారు. కాగా ఎంపీడీవో దయాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని తండాలు గ్రామంలోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కొద్దిపాటి జ్వరం వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ రోజువారి ఫీవర్ సర్వే చేపడుతూ రోగులను గుర్తించి మెరుగైన సేవలు అందించాలన్నారు. కాగా 98 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశామని అలాగే 11 మంది జ్వరంతో బాధపడుతుండగా రక్తపుత నమూన పరీక్షలు చేయడం జరిగిందని వైద్యాధికారిని తెలిపారు. సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శిలు సురేష్, పెంటయ్య, వైద్య సిబ్బంది పద్మ, సుజాత, ప్రవళిక, పంచాయతీ సిబ్బంది రాజు, ఆశ కార్యకర్తలు కవిత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బిపి, షుగర్, రక్తపుత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే రవాణా సౌకర్యం, ఉచిత వైద్యం మందులు పారుతోషకం ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. గ్రామాల్లో సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనించే పాప ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో నాణ్యమైన వైద్యం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సలోమి, హెచ్‌ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, సరిత, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, ఆశాలు పాల్గొన్నారు.

## ఈనెల 29న స్పాట్ కౌన్సిలింగ్

*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు) నర్సంపేటలో 2024-05 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నందు సిఈసి గ్రూప్‌లో మిగిలిపోయిన (ఖాళీగా ఉన్న) సీట్లకుగాను 29-08-2024న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ తెలిపారు. అట్టి కౌన్సిలింగ్‌లో పాల్గొను విద్యార్థులు మార్చి 2024 తెలంగాణ ఎస్ఎస్‌సి బోర్డు నిర్వహించు పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్పాట్ అడ్మిషన్లలో పాల్గొను విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో హాజరు కావలెను అని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ తెలిపారు. సమర్పించాల్సిన సర్టిఫికేట్‌లు టిసి, బోనఫైడ్, క్యాస్ట్, ఇన్‌కామ్, ఆధార్ కార్డు, 5 పాస్ ఫోటోలు మొదలైనవి తీసుకొని సకాలంలో కళాశాలలో హాజరు కాగలరు అని తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కురుమిళ్ల రమేష్‌చారి

*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతార్త*




బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణానికి చెందిన కురిమిళ్ల రమేష్‌చారిని జిల్లాకార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామకపత్రాన్ని డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కురిమిళ్ల రమేష్‌చారి మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కవిత విడుతలపై హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు తడిగొప్పల మల్లేష్

*నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*

అక్రమ నిందారోపణపై కవిత జైలు పాలు అయ్యిందని నేడు బెయిల్‌పై బయటికి రావడంపై ఎంతో సంతోషకరమైని తెలంగాణ ఉద్యమకారుడు తడిగొప్పుల మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు విద్యార్థి నాయకులు తడిగొప్పుల మల్లేష్, విద్యార్థుల సమక్షంలో స్వీట్లు పంచి తమ యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన కల్వకుంట్ల కవిత, ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ఆంధ్ర పాలకులు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కొల్లగొట్టాలని చూసినప్పుడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతిని భూజాన వేసుకొని తెలంగాణ జాగృతి అనే సంస్థను స్థాపించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పడంలో తన వంతు పాత్ర పోషించినటువంటి కల్వకుంట్ల కవితని నిందారోపణ చేసి ఎలాంటి రుజువులు చేయకుండా దాదాపుగా 130 రోజులకు పైగా జైల్లో నిర్బంధంచి చివరాఖరికి న్యాయమే గెలుస్తది, ధర్మమే గెలుస్తది కాబట్టి స్వచ్ఛమైన కడిగిన ముత్యం వలె బెయిల్ మీద బయటకు వస్తుందన్నారు. విద్యార్థి నాయకుడు తడిగొప్పుల ప్రవీణ్‌కుమార్, విష్ణు, నాగరాజు, మణికంఠ, సుభాష్, రాజు, సురేష్, రేణుక, రజిత, అనూష, రాధిక, సమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

**లాభాల వాటా ప్రకటించి**

**35 శాతం చెల్లించాలి**

**టీబీజీకేఎస్ రాష్ట్ర**

**అద్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

*భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త*



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాన్ని ఎన్నుకోవడానికి రూపొందించిన నిబంధనావళి ప్రకారం మళ్లీ ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అద్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లిలో కార్మిక సంఘం కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య అద్యక్షతన నిర్వహించగా పలు తీర్మాణాలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన 45 రోజులలోగా గెలిచిన సంఘానికి అధికారిక గుర్తింపు పత్రం జారీ చేయాలని, లేని యెడల గతంలో గెలిచిన సంఘంతోనే సంప్రదింపులు జరపాలని ఆయన వెల్లడించారు. సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు ఏఐటియుసి, ఐఎన్‌టియుసిలు జోరుగా పైరవీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మిక సమస్యలను యాజమాన్యం వద్ద లేవనెత్తి వాటిని పరిష్కరించడానికి ముందుకు రావటం లేదని, ఇందుకు గుర్తింపు పత్రం ఇవ్వలేదని సాకును చూపుతూ సింగరేణి కార్మికులను, చట్టాలను ఆయా సంఘాలు మోసం చేస్తున్నాయని ద్వజమెత్తారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు అందులో నుంచి 35శాతం వాటాను చెల్లించాలన్నారు. సింగరేణిలో విద్య, వైద్యం, రక్షణ విషయంలో చర్యలు మెరుగు పరచటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. భూపాలపల్లి సింగరేణి ఆసుపత్రిలో సిటి స్కాన్, ఎంఆర్ఐ, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పలు తీర్మాణాలు చేయగా కార్యవర్గం ఆమోదించింది. ప్రధానంగా 11 డివిజన్‌లలో సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టి ఫిట్, డివిజన్ కమిటీలను సెప్టెంబర్ 15 లోగా పూర్తి చేయాలని, యూనియన్ బలోపేతంకు ప్రతి కార్మికుని నుండి రూ. 500 చొప్పున చందా స్వీకరిం చాలని తీర్మానిం చారు. కార్మికులందరికి 240 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు వడ్డీ లేకుండా 20 లక్షల రుణం ఇవ్వాలని, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 25న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రసిడెంట్ కె సురేందర్‌రెడ్డి, సీనియర్ వైస్ ప్రసిడెంట్ మాదాసి రాంమూర్తి, నూనే కోంరయ్య, ఎన్ సదానందం, జే రవీందర్, కూసాని వీరభద్రం, బడికెల సంపత్‌కుమార్, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్‌కుమార్, పిట్టం లక్ష్మణ్, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, పిట్టల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కేటికే ఓసీపీ 2లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం గనిని బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్‌తో కలసి పరిశీలించిన అనంతరం గని మేనేజర్‌ను కలసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లేడేల విషయంలో ఓసీపీ కార్మికులు తీవ్ర అన్యాయం జరుగుతుందని, డంపర్ షెడ్ కార్మికులకు యాక్టింగ్ విషయంలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ మాతంగి రాంచందర్, బ్రాంచీ నాయకులు సికిందర్‌సింగ్, ఫిట్ సెక్రటరి ఎండి కరీముల్లా, సహాయ కార్యదర్శి సామ కృష్ణ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## బుడగ జంగాలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

*గార్ల, ఆగష్టు27 ప్రభాతవార్త:*




వృత్తిరిత్య సంచారం చేస్తు కుటుంబాలను పోషించుకుంటున్న బేడ, బుడగ జంగాలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధి ముల్కనూరు బుడగ జంగాల కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలతో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎస్సి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి జీవనబృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గుండేటి వీరభద్రం, కుల పెద్దలు, ఆర్ సాయిరాం, వీరన్న, లింగరాజు, చిరంజీవి, లక్ష్మయ్య, కొండయ్య, కోటయ్య, రాము, వెంకటేశ్వర్లు, శ్రీను, సమ్మయ్య, తదితరులున్నారు.

## గుర్తింపు పత్రం తీసుకొని సొంతింటి కలను నెరవేర్చాలి

*భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త*



సింగరేణిలో గుర్తింపు పొందిన అనంతరం ఏఐటియుసి కార్మికుల సొంతింటి కలను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని వద్ద మంగళవారం కార్మికులతో ఆయన మాట్లాడారు. కోలిండియాలో 30 లక్షల వడ్డీలేని రుణం ఇస్తున్నట్లుగా సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేయాలన్నారు. సింగరేణిలో ఏఐటియుసిని గుర్తింపు సంఘంగా గెలిపిస్తే నేటి వరకు గుర్తింపు పత్రం తీసుకోనందున కార్మికుల సొంతింటి కలతో పాటు ఇతర అలవెన్స్‌లపై అగ్రిమెంట్ జరగటం లేదన్నారు. గెలిచి ఆరు మాసాలు దాటినా యాజమాన్యం ఎందుకు గుర్తింపు పత్రం ఇవ్వటం లేదని, ఇందులో ఏఐటియుసి ప్రమేయం ఉందా అనే విషయంలో కార్మికులు అయోమయంలో ఉన్నారని అన్నారు. రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్‌బోర్డుకు సంబందించిన ఆర్థిక లాభాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు లాభాల్లో వాటా 35 శాతం చెల్లించాలని కంపేటి రాజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన ఎంఎల్‌ఎ జీఎస్సార్

*భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం రామప్ప, గణేపేశ్వ రాలయం సందర్శనకు వచ్చిన సందర్భంగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఘనస్వాగతం పలికారు. పూలతో స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. కాకతీయ కాలం నాటి పురాతన ఆలయాలపై గవర్నర్‌కు వివరించారు.

## మాజీ వైస్‌ఎంపిపికి ఘనసన్మానం

*గార్ల, ఆగష్టు27 ప్రభాతవార్త:*



మండల పరిధి, మండలంలో ప్రజలు ఎదుర్కొంటు సమస్యలపై గత 5సంవత్సరాల కాలంలో తన గళాన్ని విప్పి మండల అధికారులకు సమస్యలను ఎత్తిచూపి పరిష్కారంలో ఎంతో కృషి చేసిన మండల మాజీ వైస్‌ఎంపిపి, రాంపురం, మద్దివంచ పంచాయితీల మాజీ ఎంపిటిసి కట్టెబోయిన శ్రీనివాస్‌కు మద్దివంచ పంచాయితీ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పూలమాలలు, శ్యాలువాలతో ఘనంగా సన్మానించి పంచాయితీలో ప్రజలమద్యనే ఉంటు సమస్యలను పాలుపంచుకుంటు పరిష్కార దిశగా కృషి చేసినందుకు పంచాయితీ ప్రజలు ఎంతో సహకరించారని, సేవ చేసేందుకు గడిచిన పదవీకాలమే కాక భవిష్యత్‌లో కూడ ప్రజలకు అండగా నిలుస్తానని మాజి వైస్‌ఎంపిపి శ్రీనివాస్ ఈసందర్భంగా అన్నారు. కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తు అభిమానం చూపిన, గౌరవసన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేందర్, ప్రత్యేక అధికారి సీతారామయ్య, మాజీ సర్పంచ్ కుషిని బాబురావు, మాజి ఉపసర్పంచ్ భీముడునాయక్, జంపాల వెంకన్న, దూపాటి జనార్ధన్, రాగంపుల్లయ్య, కట్టెబోయిన భిక్షమయ్య, గౌని మల్లేషం, చిటాకుల రాములు, బండి ఉప్పలయ్య, పురుషోత్తం, నయీమ్, బాబురావు, పిచ్చయ్య, భిక్షం, పాఠశాల ఉపాద్యాయులు, పంచాయితీ సిబ్బంది, తదితరులున్నారు.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఎస్ఐ సృజన్‌కుమార్**

*దేవరుప్పుల, ఆగస్టు 27 ప్రభాతవార్త :*



వినాయకచవితి ని పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ సృజన్‌కుమార్ సూచించారు. మంగళవారం ఎస్ఐ సృజన్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిబంధనలకు అనుకూలంగా నిర్వహించుకోవాలన్నారు. మండపాల ఏర్పాటుకు అనుమతికి పోలీసు, విద్యుత్‌శాఖ అనుమతులు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మండలపరిధిలో ప్రజలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియచేశారు. సమావేశంలో ఏఎస్ఐ సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ మసూద్ పాల్గొన్నారు.

# అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించం

**-అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**-ప్రతినెలా నిర్వహించే సమావేశంలో అధికారులందరు పాల్గొనాలి**

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయక తప్పదు**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



మహబూబాబాద్,ఆగస్టు27,ప్రభాతవార్త

అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన అధికారుల జనరల్ బాడి రివ్యూమీటింగ్‌లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అధికారులు ప్రజల కోసం పనిచేయాలని లేనియెడల సస్పెండ్‌కు గురికాక తప్పదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి నెలా నిర్వహించే రివ్యూమీటింగ్‌లో పాల్గొనాలని పాల్గొనని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు అప్రమత్తంగా ఉంటూ సేవలందించాలని లేనియెడల వేటు తప్పదన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు ఫోన్ చేస్తే ఏ అధికారి అయినా తక్షణమే స్పందించాలని అలా స్పందించని యెడల బాధితులు నా వద్దకు వస్తే అట్టి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు విదులకు హాజరుకాకుండా కిందిస్థాయి అధికారులకు ఫోన్‌చేసి పనులు చేపిస్తానంటే ఆయా అధికారులను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడుతామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు ప్రతి ఒక్క అధికారిని పర్యవేక్షిస్తూనే ఉంటానని అధికారులకు ఎలాంటి సమస్యలున్నా తక్షణమే నన్ను సంప్రదిస్తే సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేవిధంగా అధికారులు అహర్నిశలు కృషిచేయాలని, అధికారులు ప్రజల పక్షాన ఉంటూ సక్రమంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అవని ఫౌండేషన్ వారు విద్యార్థులకు నోట్‌బుక్స్ సమకూర్చి మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవని ఫౌండేషన్ వారు విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణి చేయడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో పేద విద్యార్థుల సహాయార్థం ఇలాంటి అనేక కార్యక్రామలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. సంస్థ సభ్యులు, పాఠశాల ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త



మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోడి రాములు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో అన్నివర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. అనారోగ్యాల పాలై ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారు సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోం గడిల బిక్షపతి, కందిపాటి బాబు, మల్లయ్య, వెంకటేశ్వర్లు, గబ్బర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేధిక నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ,ఆగస్టు27,ప్రభాతవార్త

మున్సిపాలిటికేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం జనవిజ్ఞానవేదిక మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక నిర్వహణ అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితి, శ్రీనివాస్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా సీతరాంపురం పాఠశాల ప్రధానోపాద్యాయులు రామచంద్రు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరావులు హాజరయ్యారు. నూతన కమిటీలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షునిగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఐనాల నవీన్, కోశాధికారిగా లాల్‌చంద్, ఉపాధ్యక్షులుగా అనుముల సుధాకర్, జనార్ధనాచారి, గౌరవ సలహాదారుగా కాలునాయక్, గౌరవ అధ్యక్షునిగా మందాడి రామచంద్రు, అనంతరావు, ఊరుకొండ శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, వెంకన్న, విద్యా కన్వీనర్‌గా వీరస్వామి, ఆరోగ్య కన్వీనర్‌గా రాజేశ్వర్‌రావు, సైన్స్ కమ్యూనికేటర్‌గా ఉదయ్, పర్యావరణ కన్వీనర్‌గా మంగు, చెకుముకి కన్వీనర్‌గా సుబాన్, ఆడిట్ కన్వీనర్‌గా యాకయ్య, సమతా కన్వీనర్‌గా రాజకుమారి, సోషల్‌మీడియా కన్వీనర్‌గా తిరుమలరావు, సోషల్ జస్టిస్ కన్వీనర్‌గా శ్రీశైలంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.




## ఇల్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు27,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న వారి ఇళ్లకు ఇంటినెంబర్‌తో పాటు పట్టాలు అందజేయాలని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. మంగళవారం సిపిఎం పట్టణ కార్యదర్శి రావుల రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కొద్దిపాటి ఇళ్ల స్థళాలు కొనుగోలు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. పట్టణంలోని వీదిలైట్లు లేక శివారు కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇంటి నంబర్లు, వీదిదీపాల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, వెంకన్న, కోటి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మహిళ అధ్యక్షురాలికి ఘన సన్మానం

మహబూబాబాద్,ఆగస్టు27,ప్రభాతవార్త



సేవాలాల్‌సేన తెలంగాణ రాష్ట్ర మహిళావిభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయిని మంగళవారం జనగాంలో ఘనంగా సన్మానించారు. సేవాలాల్ వ్యవస్థాపకులు ధరావత్ ప్రేమ్‌చంద్‌నాయక్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబునాయక్‌ల ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లకావత్ పద్మాబాయి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషిచేస్తానని, మహనీయుల ఆశయాల సాధనకై పనిచేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో సేవాలాల్‌సేన సంఘం ప్రతిష్ట కొరకు అందరం కలసికట్టుగా సమిష్టిగా కృషిచేద్దామన్నారు. జనగాం జిల్లా సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరోజ, భాగ్యలక్ష్మి, సునిత, ధనలక్ష్మి, శారధ, లక్ష్మణ్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు27,ప్రభాతవార్త



మహాగాయత్రి అమ్మవారి ఆలయ పురోభివృద్ధి కార్యక్రమాల కోసం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ పర్కాల విజయపాల్‌రెడ్డి-రమ దంపతులు ఆలయ ప్రధాన పూజారి వంకోజు జలేంద్రాచార్యులకు మంగళవారం రూ.1లక్ష 116విరాళాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ వీరి స్ఫూర్తితో భక్తులు విరాళాలు అందజేసి ఆలయ ప్రాంగాణంలో నిర్మించే కళ్యాణమండపానికి సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయిలో సభ్యత్వాలు అయ్యేలా చూడాలి

కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త

బూత్‌స్థాయిలో సభ్యత్వాలు నమోదు అయ్యేలా చూడాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య పిలుపునిచ్చారు. మంగళవారం బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కేంద్రంలో ఒక్కొక్క బూత్‌కి సహప్రముఖ్, ఇంచార్జ్‌లు కలసి బూత్‌కు 200మందికి తగ్గకుండా సభ్యత్వం నమోదు చేయాలన్నారు. మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ప్రజలు బిజెపి వైపు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహప్రముఖ్ కొణతం వెంకటేష్, భూక్య కృష్ణ, మాలోతు వెంకన్న, రెడ్డి, నరేందర్, రాంజి, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు పత్రిక శతజయంతి

*ఇనుగుర్తి,ఆగష్టు 27, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతు వేధికలో వద్దిరాజు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుల వద్దిరాజు సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మనతెలంగాణ సంపాదకులు దేవులపల్లి అమర్‌హాజరై మాట్లాడుతూ.....దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు,వద్దిరాజు సహోదరులు సీతారాచంద్రరావు,రాఘవ రంగారావుల వద్ద కొన్ని రోజులు శిక్షణ తీసుకున్నారని,ఈలాంటి చరిత్ర కలిగిన కవులకు తెలంగాణలో గుర్తింపు రాకపోవడం చాల బాదకరమని,ఇప్పటికైనా ప్రభుత్వాలు వారి కృషిని గుర్తించి రాబోవు తరాలకు వారి విజ్ఞాన వెలుగులు అందించాలని,ట్యాంక్‌బండ్ మీద వారి విగ్రహాలు నెలకొల్పే విదంగా ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం వద్దిరాజు కిషన్ మాట్లాడుతూ...గ్రామంలో వద్దిరాజు సహోదరుల విగ్రహాలను తమ స్వంత ఖర్చుతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సీనియర్ పాత్రికేయ మిత్రులను ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,రైతు కోఆర్డీనేటర్ మంగిలాల్,వద్దిరాజు వెంకన్న,తమ్మడపల్లి కుమార్,బైరు అశోక్,చిన్నాల కట్టయ్య,గంజి శ్రీనివాస్‌రెడ్డి,గండు నాగయ్య,వివిద మండలాల పాత్రికేయులు,ట్రస్టు సభ్యులు,వివిద గ్రామాల మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు

*పెద్దవంగర,ఆగష్టు 27, ప్రభాతవార్త*



ప్రజలు తమకు జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దని,వెంటనే వైద్యున్ని సంప్రదించాలని వడ్డెకొత్తపల్లి అస్పత్రి డా.రాజ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని బొత్తల తండాలో ప్రత్యేక వైద్య శిభిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ..ప్రస్తుతం వైరల్ ఫీవర్లు విజృంబిస్తున్న నేపద్యంలో ప్రజలు వారి ఇండ్లవద్ద పరిసరాలను,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు.కాచివడపోసిన నీటిని తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బూబ,అశాకార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*దంతాలపల్లి,ఆగష్టు 27, ప్రభాతవార్త*

ప్రజలు తమతమ ఇండ్లచుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్దానిక డాక్టర్ వాణి అన్నారు.మంగళవారం మండలంలోని రామంజపురం గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించగా 93మంది రోగులను పరిక్షించి,ఉచితంగా మందులు అందచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ...ఇద్దరికి మలేరియా పరీక్ష కోసం రక్త నమూనాలు తీసుకొవడం జరిగిందని,గ్రామంలోని బిపి,షుగర్ రోగులను పరీక్షలు నిర్వహించి మందులను అందచేశామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,హెల్తు అసిస్టెంట్ చలపతిరావు,అశాలు కవిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిషేదిత వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు

*నర్సింహులపేట,ఆగష్టు 27, ప్రభాతవార్త*

ప్రభుత్వం నిషేదించిన వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్దానిక ఎస్సై సురేష్ హెచ్చరించారు.మంగళవారం మండలకేంద్రం శివారు గుట్టల్లో గుడుంబా స్దావరాలపై దాడులు నిర్వహించి సుమారు 5వందల లీటర్ల నల్లబెల్లం పానకంతోపాటు 10లీటర్ల గుడుంబాను పట్టుకుని పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*తొర్రూరు,ఆగస్టు 27,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు ఎంకె రావు,ఎన్‌విఎం చారీ లు కోరారు.మంగళవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు విధులలో నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం డిపోలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని పెండింగ్ పీఆర్‌సీలు,బాండ్ డబ్బులు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జెకె గిరి,ఆర్‌కె స్వామి, పద్మ,రమేష్ కుమార్,పీఎస్ రెడ్డి, నాగలక్ష్మి, నాగజ్యోతి, నాగేందర్, వెంకన్న,కరుణశ్రీ,సిహెచ్ వెంకన్న,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కేవుల తండాను డీఎంహెచ్‌ఓ సందర్శన


*తొర్రూరు,ఆగస్టు 27,ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయితి పరిధిలోని కేవుల తండాలో బానోత్ లచ్చిరామ్ జ్వరంతో మంగళవారం వర్ధన్నపేటలో ఒక్క ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించన విషయం తెలుసుకున్న డీఎంహెచ్‌ఓ వెంటనే తండాను సందర్శించారు.జ్వరంతో చనిపోయిన వారి ఇంటికి వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లకు,సిబ్బందికి అప్రమత్తంగా ఉండి ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్ళి రాపిడ్ జ్వరం సర్వే చేయమని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జ్వరం ఉన్న వారికి వెంటనే చికిత్స అందచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్వలిత, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉట్ల పండుగ

*చిన్నగూడురు,ఆగష్టు 27, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని రామాలయం ముందు,యాదవ సహోదరులు ఉట్టుకొట్లే పండుగను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం యాదవుల ఇండ్లవద్దనుండి మట్టికుండలో తెచ్చిన పెరుగన్నం ఉట్టిని కొడుతూ ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్దాన కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

*కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు కోరారు. మంగళవారం మండలంలోని నేరడ మోడల్‌స్కూల్, కాలేజిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. ఈ సందర్బంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వినింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు మనోజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం

*నెల్లికుదురు, ఆగష్టు 27, ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బూత్‌లేవల్‌లో బిజేపి పార్టీ 2024సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజవంతం చేసి అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేద్దామని బిజేపి పార్టీ మండల అద్యక్షులు వద్ది భవాని ప్రసాద్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బిజేపి సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ....నరేంద్రమోడీ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,ప్రజలకు తెలియచేస్తు బిజేపి పార్టీకి ప్రజల మద్దతు ఉన్నందున అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెల్కూచి నాగయ్యశాస్త్రి,నల్లాని పాపారావు,నాయకులు మోహన్‌రావు,ఫర్నే ప్రభాకర్‌రెడ్డి,కస్తూరి శంకర్‌లతోపాటు వివిద మోర్చాలకు చెందిన అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

*పెద్దవంగర,ఆగష్టు 27, ప్రభాతవార్త*



త్రైత సిద్దాంత ప్రభోద సేవాసమితీ ఇందూజ్ఞాన వేధిక తొర్రూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణుడిని కొలువుతీర్చి జ్ఞాన రీత్యానిత్య పూజలు నిర్వహించారు.కాగ నేడు మంగళవారం 2వ రోజు గోకులాష్టమిని పురస్కరించుకుని ఉదయం పూజా కార్యాక్రమాలు నిర్వహించి,మధ్యాహ్నం నుండి సాయిత్రం వరకు అంగరంగ వైభోవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

## యువత స్వశక్తితో ఎదుగాలి : ఎమ్మెల్యే

*ఇనుగుర్తి,ఆగష్టు 27, ప్రభాతవార్త*

యువత స్వశక్తితో రాణించి,తాను ఎంచుకున్న రంగంలో ముందుకు సాగాలని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బండారు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన రేణుకా ఎల్లమ్మ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు బైరు వెంకటేశ్వర్లు శస్త్ర చికిత్స చేయించుకోవడంతో వారి స్వగృహానికి వెళ్ళి పరమార్శించి,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరు అశోక్‌గౌడ్,తమ్మడపల్లి కుమార్,చిన్నాల కట్టయ్య,బైరు శ్రీనివాస్,కొయ్యేడి యాకాంతం,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్,రావుల మల్లేషం,కామినేని సురేష్, శ్రీనివాస్‌రెడ్డి ,వీరన్ననాయక్,చెడుపాక వెంకన్న, యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.






# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం పోరాడుతా

## మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, ఆగష్టు 27, ప్రభాతవార్త*



జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేంత వరకు వారికి తాను అండగా ఉండి పోరాడుతానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. టియుడబ్ల్యుజె(ఐజెయు) గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ శివారులోని మహేశ్వరగార్డెన్స్(షోయబుల్లాఖాన్ ప్రాంగణం) నిర్వహించిన ప్రథమ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత పదేళ్ల కాలంలో పాలకులు జర్నలిస్టుల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు సిద్దంగా ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ దిశగా కార్యాచరణ జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్‌కార్డులు ఎందురు పనికి రాలేదన్నారు. అప్పటి పాలకులు కేవలం తమ మైలేజి కొరకు మాత్రమే ఈ హెల్త్ కార్డులను జారీ చేసారన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు తమ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఏజెన్సీ మండలాల్లో అమలులో ఉన్న గిరిజన చట్టాల కారణంగా ఇళ్ల స్థలాల పంపిణి కొంత ఇబ్బందికరమైనదే అయినప్పటికీ ఇక్కడి ప్రత్యేక పరిస్థితుల గురించి సిఎం ధృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంత జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాల్లో పాలు పంచుకుంటానన్నారు. టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు గత అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ఘనత టియుడబ్ల్యుజె ఐజెయుకే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత జర్నలిస్టులకు కూడా మంచి రోజులు వస్తాయని ఆశపడ్డ వారికి నిరాశే మిగిలిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు అన్ని రకాలుగా పాటు పడతామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన మాటలన్నీ నీటిమూటలుగా మారిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టేలా స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్య, వైద్య



సౌకార్యల కల్పనతో పాటు ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలనే న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి ముందు కలం యోధుడు దివంగత జర్నలిస్టు షోయబుల్లాఖాన్ చిత్రపటం వద్ద అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం జర్నలిస్టు అమరుల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ప్రథమ మహాసభ సందర్భంగా ఎమ్మెల్యేను, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవి, సభ్యుడు వేణు, జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, టిడబ్ల్యుజెఎ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న, తేజావత్ రవి, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ, కోరె పాపయ్య, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రపు యాకాంబరం, భూక్య మంగీలాల్, కోషాధికారి కరుణాకర్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యుడు శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ప్రతినిధులు అశోక్‌గౌడ్, రంగాచౌదరి, సీతారాం, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు చంద శ్రీను, గుండోజు శ్రీనివాస్, ఇంచార్జి తహసిల్దార్ కోమల, ఎంపిడిఓ వీరస్వామి, సంఘం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రథమ మహాసభ నిర్వహణకు సహకరించిన దాత స్థానిక మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలును మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి మెమెంటో అందజేసారు.

# విజయవంతంగా ఖానాపూర్ మండల పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

*ఖానాపురం, ఆగష్టు 27, ప్రభాతవార్త*

పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆదేశానుసారం ఖానాపూర్ మండలంలో సభ్యత్వ నమోదు చేయించారు.ఇట్టి కార్యక్రమానికి పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి అలాగే అబ్దుల్ గఫార్ మరియు మాజీ ఖానాపూర్ పిఆర్టియు అధ్యక్షులు నెల్లూరు ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఖానాపూర్ పిఆర్‌టియు మండల అధ్యక్షులు అలువాల భిక్షపతి మరియు ప్రధాన కార్యదర్శి భూక్య వీరన్న ఆధ్వర్యలో రాష్ట్ర,జిల్లా,మండల శాఖల సహకారంతో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఖానాపూర్ మండలంలో ఊహించని రీతిలో ఎక్కువ సభ్యత్వ నమోదు చేశారు.ఇట్టి నమోదు కార్యక్రమానికి సహకరించిన ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొందిన జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డిని మరియు ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొంది మదిలీపై వెళ్లిన ఖానాపూర్ మండల మాజీ పిఆర్‌టియు అధ్యక్షులు నెల్లూరు ప్రసాద్ రావుని జెడ్పిహెచ్ఎస్ ధర్మారావుపేట పఠశాలలో శాలువాలతో సత్కరించారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన రాష్ట్ర బాధ్యులు జెత్రాం నాయక్‌కి, పెండెం భాస్కర్‌కి, జిల్లా మరియు మండల బాధ్యులు,బోడలాలుకి,పెద్ది రాజుకి, డి.వీరన్నకి మరియు సహకరించిన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాద్యాయులకు ఖానాపూర్ మండల పిఆర్‌టియు శాఖ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులకు అరటితోటలతో అధిక దిగుబడులు

*దుగ్గొండి, ఆగష్టు 27, ప్రభాతవార్త*



రైతులు అరటితోటలు సాగుచేస్తే మెలైన పంటలు వస్తాయని ఉద్యానవన అధికారిని జ్యోతి అన్నారు.మండలంలోని మంగళవారం చాపలబండ, మందపల్లి గ్రామాల్లో అరటి తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఉద్యానవనం పంటలవైపు మొగ్గ చూపాలన్నారు.ఉద్యానవన పంటలు సాగు చేసుకున్న రైతులు సకాలంలో ఎరువుల యాజమాన్యం చేపట్టాలన్నారు.అరటీ,బొప్పాయి పంటలు సాగు చేసుకున్నట్లయితే 40శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.అరటి,బొప్పాయి సాగు చేసిన రైతులు ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్‌తోపాటు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు.రైతులకు ఉద్యానవన పంటలకు 90శాతం రాయితీతో డ్రిప్పు అందుబాటులో ఉంటుందని కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ఎడెల్లి అశోక్ రెడ్డి, ఆరే రాజిరెడ్డి, అంబరగొండ బాబురావు, పొలంపల్లి సాంబరెడ్డి, తోకల తిరుపతి రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎడెల్లి దామోదర్ రెడ్డి, ఆరె కరుణాకర్ రెడ్డి, ఆరె హైమావతి, ఎడెల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిని పరిశీలించిన ఎంపి

## అసంపూర్తి నిర్మాణంపై అసహనం

*గూడూరు, ఆగష్టు 27, ప్రభాతవార్త*



గూడూరు-మహబూబాబాద్‌ల మధ్య అసంపూర్తి నిర్మాణంతో ఉన్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్-365)ని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని బొద్దుగొండ నుండి భూపితిపేట వరకు ఆయన రోడ్డును పరిశీలించి భూపతిపేటవాసులతో మాట్లాడారు. సంవత్సరాల తరబడిగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ఎంపి ఆగ్రహం వ్యక్తం చేసారు. చరవాణి ద్వారా సంబంధిత ఎన్‌హెచ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వారి పనితీరు పట్ల అసహానం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి ఉండగా ఎక్కడి పనులు అక్కడే వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారి నిర్మాణ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపి వెంట గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, అమరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శివ, అశోక్, ఏకాంబరం, శివకృష్ణ, యుగంధర్, శ్రీనివాస్, మల్లేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గంగారం మండలంలో అదనపు కలెక్టర్ పర్యటన

*గంగారం, ఆగష్టు 27, ప్రభాతవార్త*



మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్ వత్సల్ టొప్పో మంగళవారం గంగారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పిహెచ్‌సి, కస్తూర్బా విద్యాలయం, ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పిహెచ్‌సి పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి ఓపిలో అందిస్తున్న సేవల గురించి పేషంట్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఐపి వార్డు, ఫార్మసీలను పరిశీలించారు. మందులు సరిపడా ఎప్పటికీ సిద్దంగా ఉంచుకోవాలన్నారు. కసూర్బా విద్యాలయం, ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన సమయంలో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదుల్లో పాఠ్యాంశాల బోధన విద్యార్థులు అర్థం చేసుకునేలా ఉండాలన్నారు. రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను, త్రాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో గవర్నర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లనుఅదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిజి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈనెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం జనగామ మండలంలని ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం పరిదిలోగల మినీస్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా రూట్‌మ్యాప్ ప్రకారంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. పరిశుభ్రత పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియంలో తాగునీరు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గవర్నర్‌చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. గవర్నర్‌ను స్వాగతించే ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. పర్యవేక్షణోల కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ సరిత, డీపీఓ స్వరూప, డీఆర్‌డీఏ వసంత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్




**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్(సిడిఎంఏ) విపి గౌతమ్ కుడాకి చెందిన పలు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే, సిపివో అజిత్ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి ఉనికిచెర్ల గ్రామంలోని యునీ సిటీ, దేవన్నపేటలోని మా సిటీ, వరంగల్‌లోని ఓసిటీ మరియు ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్‌ఆర్) రోడ్డు పనులను మరియు బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్ర పనులను పరిశీలించారు. అనంతరం హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి నాయింనగర్‌లోని నాలా పై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. అనంతరం కుడా కార్యాలయానికి విచ్చేసిన విపి గౌతమ్‌కి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శాలువాతో సత్కరించి ఆహ్వానించారు.

# ములుగు జిల్లాపై ప్రభుత్వం చిన్న చూపేలా ?

మొదటి పేజీ తరువాయి

ఫిబ్రవరి 2019 వ సంవత్సరంలో భూపాలపల్లి నుండి ములుగు జిల్లా ఏర్పాటు జరిగింది. అయినప్పటికీ జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు జరుగలేదు. ములుగు జిల్లా ఏర్పడి ఐదేళ్ల కావస్తున్నా ఇంత వరకు విద్యుత్ ఎస్ఈ కార్యాలయం మంజూరు కాలేదు. ఏ చిన్న పని ఉన్నా జిల్లాలోని విద్యుత్ వినయోగదారులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది విలువైన సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోతూ భూపాలపల్లి జిల్లా కు వెళ్లాల్సి వస్తుంది. అయినా కొన్ని సందర్భాల్లో పనులు కాకుంటే మరుసటి రోజు పోవడం తో తీవ్ర ఆర్థికంగా నష్టపోతున్నారు. ములుగు జిల్లా ఆవిర్భావం జరిగిన తరువాత పోలీసు శాఖకు ఎస్పీ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఏర్పరిచి డి.ఎం అండ్ హెచ్ఓ ను నియమించారు. ఇలా అనేక శాఖలకు చెందిన జిల్లా కార్యాలయాలు ఏర్పరిచి అధికారులను నియమించారు. అయితే విద్యుత్ శాఖకు సంబంధించి జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయక ఎస్.ఈ ని నియమించకపోవడం బిహెచ్‌పిఎల్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజినీరింగ్ ములుగు జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లాలలకు ఒక్కడే ఎస్ఈ కావడం తో పనులు సకాలంలో కాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. భౌగోలికంగా అత్యధిక విస్తీర్ణం కలిగి, ఆపారమైన అటవీ సంపద కలిగి, సుమారు 3 లక్షల పై చిలుకు 2011 జానాభా లెక్కల ప్రకారం జానాభా కలిగిన ములుగు జిల్లాను చిన్న చూపు చూస్తు విద్యుత్ ఎస్.ఈ కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఏర్పాటు చేయక పోవడం, మేనేజ్‌మెంట్ యొక్క పూర్తి వైఫల్యంగా పలువురు భావిస్తు న్నారు.




ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ములుగు జిల్లాలో జరుగుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం అధిక మొత్తంలో ఖర్చు అవుతుంది. జాతర సమయంలో విద్యుత్ సిబ్బంది 24 గంటలు నిరంతరం కష్టపడి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా పనిచేస్తున్నారు. ఇలాంటి పేరున్న ములుగు జిల్లాలో విద్యుత్ జిల్లా కార్యాలయం లేకపోవడం విడ్డూరంగా ఉంది. ములుగు జిల్లా ఏర్పడి సుమారు ఐదేళ్ల కాలం కావస్తున్న ఇంత వరకు ములుగు జిల్లా విద్యుత్ కార్యాలయం ఏర్పాటుకు నోచుకోకపోవడం బాధాకరంగా ఉంది. జిల్లా మంత్రి అయిన డా. సీతక్క చొరవ చూపి ములుగు జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# గ్రేటర్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

## సిడిఎంఏ తో సమావేశమైన మేయర్ ఎమ్మెల్యేలు కూడా చైర్మన్.. హాజరైన జిల్లాల కలెక్టర్లు కూడా వైస్ చైర్మన్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ ప్రభాతవార్త :**

కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం సిడిఎంఏ (కమిషనర్ ఫర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) విపి గౌతమ్ స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగర గుండు సుధారాణి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డా॥ సత్య శారద, షేక్ రిజ్వాన్ భాషా కూడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. కుడా, జీడబ్ల్యూఎంసి పరిధిలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న పనులు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మొదలైన పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ పట్టణాభివృదద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఉనికి చెర్ల వద్ద ఏర్పాటు చేసిన యునీసిటీ వెంచర్, మడిపల్లి వద్ద ఏర్పాటుచేసిన మా సిటీ వెంచర్‌తో పాటు వరంగల్ నగరంలోని ఓ సిటీ వెంచర్, ఐఆర్‌ఆర్, కాళోజీ కళాక్షేత్రంతో పాటు నయీం నగర్ రహదారిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాళోజి కళాక్షేత్రాన్ని సందర్శించి పనులు తుది దశకు చేరుకున్నాయని కాళోజి జయంతి (సెప్టెంబర్ 9) రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నయీమ్ నగర్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించిన క్రమంలో పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, హెచ్ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్, కూడా ఈఈ భీమ్ రావు. ఏఈలు రాగి శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364